ANDHRA BHOOMI Phone: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126
Reg. H. 309
ఉదయం * *
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
స్థానియల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 వెలలకు „ 2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు } సెం.మీ. 4-00 (వరి ధారి అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

పెండ్లిండ్ల సీజన్‌కు
కంచి, ధర్మవరం, బనారస్,
బెంగుళూరుల నుండి వచ్చిన అందమైన
చీరెలు
మీకు నచ్చినవి ఎన్నుకోండి!
బుల్‌చంద్ అండ్ కంపెనీ
ఆబిడ్ రోడ్, హైద్రాబాద్
ఫోన్: 41238
(KHAN & SONS)

111885

సంపుటి 8 : సంచిక 137 * సికిందరాబాద్ 19-2-1968 సోమవారం * 6 పేజీలు : 12 పైసలు

సైగాన్ తోసహా 47 నగరాల పైకి కేసాంగా తిరిగి గెరిల్లాదాడులు

దక్షిణవియత్నామ్‌లో పెక్కుచోట్ల తీవ్రమైన పోరాటాలు

సైగాన్, ఫిబ్రవరి 18 (ఎ.పి.ఎ ఎఫ్.పి. రాయిటర్)

సైగాన్‌తోసహా దక్షిణవియత్నామ్‌లోని 47 నగరాలు, సైనిక స్థావరాలపై వియత్‌కాంగ్ గెరిలాలు నేటి వేకువఝామునఏకకాలంలో భారీ ఎత్తున దాడులు జరిపారు.

ఈవిధంగాఏకకాలంలో అన్నిప్రదేశాలపై గెరిల్లాల దాడులు జరగడానికిది రెండవ పర్యాయం

సైగాన్ సమీపంలో అమెరికన్ బలాల ప్రధాన వైమానిక స్థావరం టాన్‌సాన్‌హట్‌పై మరఫిరంగులతో రాకెట్లతో గెరిల్లాలు బాంబులు జరిపారు.

నేటిదాడులు 1968లో జరిగిన గెరిల్లాదాడుల తరహాలోనే ఉన్నాయనీ అయితే అంత తీవ్రంగా మాత్రం లేవనీ రికార్డుచేయడం జరిగింది.

వియత్కాంగ్ బలాలు మరోపారి దాడి జరపనున్నట్టుగా అమెరికన్లకు ముందుగా సమాచారం అందడంతో ఎదుర్కొనడానికి వారు సమాయత్తమై ఉన్నారు.

శతఘ్ని బాంబుల వెంటనే గెరిల్లాలు

పత్రికా సిబ్బంది వేజ్ బోర్డు సిఫారసులపై త్రైపాక్షిక చర్చలు

రిట్ దరఖాస్తులను ఉపసంహరించాలని యజమానులకు సలహా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 17 (యు.ఎన్.ఐ.) జర్నలిస్టులు, జర్నలిస్టేతర ఉద్యోగులకు వేజ్ బోర్డుల అవార్డులను అమలు జరపడం విషయంలో తమకు అందవలసిన పారితోషికాలు అన్యాయమని ఉద్యోగులు సంతృప్తి పరిచేందే విధంగా వ్యవహరించాలని యజమానులను కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ జె.ఎన్. హాతీ కోరారు.

వార్తాపత్రికల యజమానుల ఉద్యోగుల ప్రతినిధులను అయన నేరుగ్గడ సమావేశ పరిచారు.

అవార్డులు అమలు జరగకుండా పై ఇబ్బందులని కోరుతూ కోర్టులలో దాఖలు చేసిన పిటిషను ఉపసంహరించుకోవాలని అయన యజమానులకు సూచించారు.

తమ సంస్థలో నిష్ణాతులైన పత్రికల యజమానులెవరైనా ఈ అవార్డులను అమలు జరపదలంచితే తమకేమీ అభ్యంతరంలేదని ఐ. ఇ. ఎన్. ఎస్. ప్రతినిధి చెప్పారు.

వివాదాస్పదమైన అంశాలనుగురించి ప్రత్యేకంగా చర్చించడానికి మార్చి నెల మొదటివారంలో బొంబాయిలో తిరిగి సమావేశం కావడానికి యజమానులు, ఉద్యోగుల ప్రతినిధులు అంగీకరించారు.

ఇది ఇలాఉండగా ఫిబ్రవరి 19వ తేదీన పార్లమెంటుభవనం ముందు ప్రదర్శనలు చరపాలని ఢిల్లీ వార్తా పత్రికల సిబ్బంది సమాఖ్య నిర్ణయించినది.

ప్రదర్శకులను అరెస్టు చేసినట్లయితే ఢిల్లీలోని పత్రికలన్నిటిలోనూ హెడ్ లైన్లుగా పత్రికలు ప్రచురించాలని కార్యకర్తలు సమావేశమై నిర్ణయించుకొన్నారు.

—:(*):—

మసూచి నివారణకు జాతీయ కార్యక్రమం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18

మసూచి నివారణ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు పరచాలంటే, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ముద్ద టీకామందును ఈ దేశంలోనే ఉత్పత్తిచేయటం అవసరం. దానికి మొత్తం 20కోట్ల మోతాదుల టీకామందు అవసరంకాగా 1967లో ఈదేశంలో 8కోట్ల 2లక్షల 80 వేల మోతాదులు టీకామందు ఉత్పత్తి అయింది;

ఆరోగ్య కుటుంబనియంత్రణ నగరాభివృద్ధి మంత్రిత్వశాఖలో ఆరోగ్య పరిశీలకుడ అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.కె. దొరైస్వామి ఈ విషయాన్ని ఇక్కడ తెలియచేశారు టీకామందు తయారుచేసే సంస్థల డైరెక్టర్లు మూడో సమావేశానికి అయన అధ్యక్షత వహించారు.

దేశంలో బాలుగు చోట్ల ప్రస్తుతం టీకామందు తయారు చేయబడుతున్నదని, యునైటెడ్ కింగ్డమ్ అంతర్జాతీయ కాలం అత్యవసరనిధి, ప్రపంచఆరోగ్య సంస్థ, అవసరమైన పరిశోధనాలను పాశ్చాత్య పరిజ్ఞానాన్ని సమకూర్చుటంతో అవసరమైనంతగా టీకామందును ఈసంస్థలు తయారు చేయటానికి వీలౌతున్నదని డాక్టర్ దొరైస్వామి చెప్పారు.

రష్యా ఇప్పటికప్పుడే 72 కోట్ల 80 లక్షల మోతాదుల టీకా మందును పంపిణీ చేసింది. మరో 2 కోట్ల 20 లక్షల మోతాదుల మందు ఈ యేడు ఏప్రిల్ ఆఖరుకు అందగలదని అనుకుంటున్నారు.

ఆరోగ్య, కుటుంబ నియంత్రణ నగరాభివృద్ధి మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. పరోక్ కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు

ఈ సమావేశంలో టీకా మందు తయారుచేసే సంస్థలు పనిచేస్తున్న పద్ధతిని సమీక్షించారు. నిపుణుల సంఘం శాస్త్రీయంగా చేసిన సిఫార్సులను పరిశీలించారు.

—:(*):—

ఔత్సాహిక నటులకు స్వల్పకాలిక శిక్షణ కోర్సు ఏర్పాటు

హైదరాబాదు ఫిబ్రవరి 17

నటీనటులకు శిక్షణ ఇవ్వడానికి అధికారి పథకం ఏర్పాటైన 8 వారాల స్వల్పకాలిక శిక్షణ కోర్సుకు హైదరాబాదు ఆకాశవాణి కేంద్రం మాజీ డైరెక్టర్ శ్రీ ఎ. విఠల్ రావు ఇటీవల ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంలో అయన ప్రసంగిస్తూ ఈ కోర్సును ఏర్పాటు చేసిన కాట్యనిధ్యాలయం నిర్వాహకులను అభినందించారు వాటి కళకు ఈ సంస్థ చేస్తున్న కృషిని ప్రస్తావించారు.

అంతకుముందు కాట్యనిధ్యాలయం డైరెక్టర్ శ్రీ ఎ.ఆర్. కృష్ణ కోర్సుకు శిక్షణ శాలలో నటులకు నటనకు సంబంధించిన పాఠాలు మాత్రమే కాకుండా వేషధారణ గురించి పాఠాలు చెప్పడమే కాక ప్రయోగాత్మకంగా కూడ బోధించడం జరుగుతుందన్నారు. నాటకాలు, థియేటర్ల చరిత్ర గురించి కూడ వారికి వివరించడవుతుందని అయన అన్నారు.

శ్రీ యస్ ఆర్. మంత్రి వందన సమర్పణ చేసారు.

ప్రభుత్వరంగంలో గృహనిర్మాణ పథకాల అమలుకై సూచన

బొంబాయి ఫిబ్రవరి 18 (యు. ఎన్. ఐ.)

భవన నిర్మాణ కార్యక్రమాలలో ప్రభుత్వ రంగం కూడా ప్రవేశించాలని కేంద్ర ఉపమంత్రి ఇక్బాల్ సింగ్ నిన్న ఇక్కడ సూచించారు.

విస్తృతమౌతున్న పట్టణ ప్రాంతాలలోనూ పరిశ్రమలు విపరీతంగా అభివృద్ధి చెందినచోటనూ నివాస సమస్యను పరిష్కరించే దుకుగాను ప్రభుత్వరంగం గృహ నిర్మాణానికి పూనుకోవాలని అయన సూచించారు.

చెంబూరులో టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఏర్పాటు చేసిన "హౌసింగ్ మేనేజ్ మెంట్" కోర్సు ముగింపు ఉత్సవసందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ సింగ్ ఈ విధంగా సూచించారు.

గుమ్మడిదల హైస్కూలు విద్యార్థి సంఘం ఎన్నికలు

మెదక్ ఫిబ్రవరి 18

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా గుమ్మడిదల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థి సంఘ కార్యవర్గానికి ఈ కిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు ఉపాధ్యక్షులు (శ్రీయుతులు) కె. వెంకటేశం, కనకయ్య, కార్యదర్శి శ్రీయుతులు కె. సత్యనారాయణ, సహాయ కార్యదర్శి (శ్రీ) జి. భద్రప్ప, సహాయ కార్యదర్శులు (శ్రీయుతులు) కె. వీరయ్య, సి. హెచ్. రామచంద్రమూర్తి (టిచర్లు) విద్యార్థి సంఘం ఎన్నికల అనంతరం సమ మాతన కార్యవర్గ సభ్యులు సమాన స్వీకారం చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (శ్రీ) సి. హెచ్. హరినారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం కొనసాగింది.

ఉపగ్రహాలద్వారా టెలిఫోన్లు పనిచేసే సౌకర్యం

వాషింగ్టన్ ఫిబ్రవరి 18

ఈ నెల మొదటో సముద్రగర్భంలో ఉన్న రెండు కేబుళ్ళు దెబ్బతినిపోయాయి. అట్లాంటిక్ మహాసముద్రానికి అవతలి ఇవతలి ఉన్న దేశాలమధ్య టెలిఫోను సర్వీసు నిలిచిపోయి ప్రమాదమెర్పడింది అన్నదు ఈ కేబుళ్ళు చేసే పనిని రెండు ఉపగ్రహాలద్వారా చేయించారు. వినికి అంతరాయం కలుగకుండా జరిగిపోయి ది.

ప్రపంచ ఉపగ్రహాలసంస్థ (కంశాట్) గురువారంనాడు ఈవిషయం వెల్లడించింది. ఆరోజున ఈఉపగ్రహాలు వాటి కక్షలో ఎప్పుడు చేయవలసిన ఎక్కువ పని చేశాయని వారు తెలిపారు.

సముద్రంలో కేబుళ్ళు ఫిబ్రవరి 10 18 తేదీలలో చెడిపోయాయి. తరువాత బాగు చేశారు. ఈ రెండు ఉపగ్రహాల అంతర్జాతీయ ప్రసార ఉపగ్రహ సంస్థ (ఇంటెల్‌శాట్)కు చెందినవి. కంశాట్ అమెరికన్ సంస్థ 86దేశాలకు సభ్యత్వం కల ఇంటెల్‌శాట్‌కి ఇది మేనేజరు. అంటే దాని తరపున ఇది పనులు నిర్వహిస్తుంది.

ఆ అత్యవసర పరిస్థితి ఏర్పడిన సమయంలో 177 సర్కిట్లు అదనంగా ఉపగ్రహాలద్వారా పని చేశాయనీ, అంటే మొత్తం 488 సర్కిట్లు పని చేశాయని వారు తెలిపారు. ప్రతి ఒక్క సర్కిట్ ద్వారా అటూ ఇటూ నాలుగ్గడవలు. కనక టెలిఫోన్ ప్రస్థానికి 1100 సర్కిట్లు కావాలి.

1966లో సమకూరించిన అట్లాంటిక్-2. దీనిని 1967 మార్చిలో ప్రయోగించారు.

దేవరకొండ హైస్కూలు స్వపరిపాలన దినం

దేవరకొండ ఫిబ్రవరి 18

దేవరకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 14న స్వపరిపాలన దినము జరిపారు. శ్రీ ఎల్. మోహన్ రెడ్డి, డి.ఇ.ఓ. గా శ్రీ ఎన్. రాఘవరెడ్డి హెడ్మాస్టరుగా లక్ష్మీనారాయణ రంగారెడ్డి వి. చంద్రమౌళి విశ్వనాథం. చేల్మన్. డి. కె. రాజు డామోదర్ రెడ్డి జనార్దన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి అనంతరాములు. రజియుల్లా ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. హెడ్మాస్టరు శ్రీ కేపటూపణరావు. శ్రీ రాంరెడ్డి పర్యవేక్షణ జరిపారు.

పంచాంగం

సోమవారం ఫిబ్రవరి 19

స్వస్తి శ్రీ శాలివాహన శకం ప్రమాదీచ సంవత్సర మాఘ శుక్ల పంచమి రాత్రి గం. 12 06నిముల వరకు. తదుపరి షష్ఠి. స్వాతి రాత్రి గం 2-09 నిముల వరకు తదుపరి విశాఖ పట్టణం ఉదయం గం 8 50 నిముషముల గం 10-20 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారములు ప్రారంభమునకూ, గృహప్రవేశమునందు మార్పులకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీ సేవకూ కీడారి గ సంబంధ విషయములకూ బ భూమి తులమందు సహాయ పెడుకూ శుభము కాదు.

మధ్యాహ్న పాయంసమయములు ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీ సేవకూ కీడారి గ సంబంధ విషయములకూ బ భూమి తులమందు సహాయ పెడుకూ శుభము కాదు.

వ్యాపారరంగం; వెండిబంగారములు యశాతిశయముగా నుండును. మారెలు మూలెగ జల ప్రతిజనవిహార స్థాకుల మెప్పుధిం తగును.

ప్యాబ్లో నౌక సిబ్బంది నేరం ఒప్పుకోవడం కోరియా ప్రకటన

టోక్యో ఫిబ్రవరి 17 (ఎ. పి.)

గూఢచారి నౌక ప్యూబ్లోలోని 82 మంది సిబ్బంది నేరాన్ని అంగీకరిస్తూ, క్షమాపణ కోరుతూ వారి ఇచ్చినట్టు చెబుతున్న పత్రాన్ని ఉత్తర కొరియా రేడియో ప్రకటించినది. తాము చేసిన "నేరాలకు" అమెరికా తమ పాపణ కోరడం, కొరకపోవడంపై తమ అధ్యక్షం ఆధారపడి ఉంటుందని ఈ ఉద్యోగులు పేర్కొన్నారు.

"గూఢచారి చర్యలకు పాల్పడడానికి అమెరికా మనుష్యులను బలవంతపెట్టినది. అమెరికా మేము చేసిన నేరాలను ప్రకటించి ఉత్తర కొరియా ప్రభుత్వానికి క్షమాపణ చెప్పకోవడం చెప్పకోక పోవడంపై మా అధ్యక్షం ఆధారపడి ఉంటుంది" అని ఈ పత్రంలో ఉన్నట్టు కొరియా కేంద్ర వార్తా సంస్థ ప్రకటించినది.

రాష్ట్రంలో ఉల్లి పంట

హైదరాబాద్ ఫిబ్రవరి 18

ఆంధ్రప్రదేశ్‌లో 1967 డిసెంబరు నెలాఖరువరకు 24 000 ఎకరాల విస్తీర్ణంలో ఉల్లిపంట వేసినట్లు అంచనా. పంటవిస్తీర్ణం యీసారి నిరుటికంటె 15 శాతం పెరిగి ది.

కడప, హైదరాబాదు, గుంటూరు అనంతపురం, కర్నూలు, మెదక్, మహబూబ్‌నగర్, విశాఖపట్నం, తూర్పు గోదావరిజిల్లాలలో ఉల్లిపంట ఎక్కువగా వేస్తారు. 85 శాతం విస్తీర్ణం యీజిల్లాల్లోనే ఉంది.

నగరంలో నిషేధాజ్ఞలు విధింపు

హైదరాబాద్ ఫిబ్రవరి 18

హైదరాబాదు సికింద్రాబాదు నగరాల మునిసిపల్ హద్దులలో సభలు సమావేశాలు, ఊరేగింపులు నిషేధిస్తూ నగర పోలీసు కమీషనరు ప్రకటన చేశారు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ శాసన సభ భవనానికి చుట్టూరా ఒక మైలు లోపుగా అయిదుగురు లేక అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశంగా మూసగడం సమావేశాలవడాన్ని కూడా అయన నిషేధించారు.

రాష్ట్ర శాసన సభా భవనంనుంచి ఒక మైలు వెలుపల సభలు జరగదలచుకున్న వారు తమ ప్రాంతాన్ని కలెక్టరుగారి చేత అసిస్టెంట్ పోలీసు కమీషనరు వద్దనుంచి అనుమతి పత్రం పొందవలసి ఉంటుంది. అదుకుగాను అయనకు సభజరిగే తేదీ సమయం స్థలం వారి చిరునామా మొదలైన వివరాలు పేర్కొంటూ దరఖాస్తులు ఇవ్వవలసి ఉంటుంది.

ఈ ప్రకటన 1968 ఫిబ్రవరి 19వ తేదీ ఉదయంలను చివ్ ఫిబ్రవరి 24 వ తేదీ అర్ధరాత్రి వరకు అమలులో ఉంటుంది.

వాస్తవిక మత సంబంధమైన ఊరేగింపులకు వివాహాదిశుభకార్యాలకు మాత్రం నిషేధాజ్ఞలు వర్తించవు.

వియత్నామ్ యుద్ధంలో మిత్ర దేశాలను ఇరికించాలని అమెరికా యత్నాలు

వియత్నామ్ యుద్ధంలో పాల్గొంటున్న ఏడు దేశాల విదేశాంగ మంత్రులు సమావేశం వచ్చే ఏప్రిల్ నెలలో న్యూజిలాండ్ రాజధానియైన వెలింగ్టన్‌లో జరగవలసి వుంది. అక్కడ జరిగే "సీటో" సమావేశాన తరం ఈసమావేశం జరుగుతుందని సియోల్ దక్షిణ కొరియా) వార్తా సంస్థ హేట్టా న్ లోంగ్వే తెలియజేస్తోంది.

ఈ సమావేశంలో చర్చింపబడే సమస్యలు ఏమిటో అందులో చర్చకు పెట్టబడే సమస్యల పూర్తి జాబితాను ఇప్పుడప్పుడే ఇవ్వడం కష్టమైనదిగా ఉంటుంది. అయినప్పటికి ప్రధాన అంశం మాత్రం రహస్యంకాదు. దానిని గురించి పాకిస్థాన్ దేశాలలోని చాలా పత్రికలు జాబితాయి వియత్నామ్ యుద్ధంలో అమెరికాకు సహాయకులుగా వున్న దేశాలు చేయవలసిన "పెద్ద సహాయం" అంటే దక్షిణ వియత్నామ్‌కు ఇంకా ఎక్కువ సైన్యాలను పంపడం, అనేదే ప్రధాన చర్చనీయాంశంగా వుంటుందని అని రాశాయి.

ఇప్పటికే అమెరికన్ యుద్ధకార్యాలయం దక్షిణవియత్నామ్ అవసరాలకు దాదాపు 6 లక్షల మంది సైనికులను అనేక యుద్ధనౌకలను వాలను హెలికాప్టర్లను కవచశకటాలను, ఆయుధాలను పంపింది. అమెరికా ఒత్తిడితో దానిని పెత్తనం కింద వున్న దేశాలు దాదాపు 40 వేల మంది సైనికులను పంపాయి. ఈ విషయంలో దక్షిణకొరియా ప్రభుత్వం ప్రత్యేక ఉదారత చూపింది. వియత్నామ్ యుద్ధానికి 61 వేలమంది దక్షిణ కొరియన్ సైనికులు పంపబడ్డారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే సియోల్ సైనికులు కాకుండా సైనికులను అమెరికాకు అమ్మింది. ఎందుకనంటే ఇదంతగాను అమెరికన్ ప్రభుత్వం ఒక్కొక్క సైనికునికి వెంకు 200 డాలర్లు చొప్పున ఇస్తోంది.

బాంకాక్ రాజకీయ వేత్తలు కూడ ఇటువంటి బేరానికే ఒప్పుకున్నారు. తమ దేశానికి అమెరికా "సహాయ" రూపంలో ఇచ్చే 10 కోట్ల డాలర్లకు బదులుగా 2600 మంది సైనికులను వియత్నామ్‌కు పంపారు. అమెరికా, దాని కీలుబొమ్మ దేశాలూ పంపిన సైన్యాలను దక్షిణ వియత్నామ్ సైన్యానికి జతచేస్తే మొత్తం 10 లక్షలకు సైగా అవుతుంది ఈ సైన్యమంతా ఆధునిక అయుధాలతో దక్షిణ వియత్నామ్ జాతీయవిమోచన సమితి దళాలతో పోరాడుతోంది.

అయినప్పటికీ; ఈ బహుళ్ళమైన సైన్యం దక్షిణ వియత్నామ్ దేశభక్తుల ప్రతిఘటనను విచ్ఛిన్నం చేయలేకపోతోంది అంతేగాక ఈ ప్రతిఘటన బాబాటికి ఎక్కువవుతోంది దక్షిణ వియత్నామ్‌లోని అమెరికన్ సైన్యాల పరిస్థితి వారికి సహాయంగా వెళ్ళిన ఇతర దేశాల సైన్యాల పరిస్థితి రోజు రోజుకీ హీనమవుతోందని ఇటీవల రాయిటర్ వార్తా సంస్థ తెలియజేసింది సైగాన్‌లోని అమెరికన్ సైనిక కార్యాలయం వార్తల ప్రచారం చాలావరకు అమెరికన్ విధానాలకు అనుకూలంగా ఉండే వేనవిశాలంలో కూడా దక్షిణ వియత్నామ్ జాతీయ సమీక్షన సమితి సైన్యం చురుకుగా పోరాడుతోంది. కాంగ్ తిన్ తు ప్రాంతాలలోనూ దానాంగ్ ప్రాంతంలోనూ, మెకాంగ్ డెల్టాలోనూ దేశభక్తులు విజయవంతమైన దాడులు జరుపుతున్నారు. గ్రామాలను "రిస్ట్రూక్చరు చేయడం" అనే అమెరికన్ కార్యక్రమం పూర్తిగా విఫలమైంది. జనరల్ వెస్ట్ మోర్ లాండ్ మాటలలోనే చెప్పాలంటే "ఈ కార్యక్రమం అమలు జరపవారంభించిన 1966 నుంచీకూడా దానికి అత్యంత తీవ్రమైన కష్టాలు ఎదురౌతున్నాయి"

అధునిక ఆయుధాలు. అధునాతమైన విమాన విధ్వంసక తుపాకులు. రాకెట్లు కలిగిఉన్న దక్షిణ వియత్నామ్ దేశభక్తులు తమ శత్రువులకు రోజురోజుకీ ఎక్కువ నష్టాలు కలుగజేస్తున్నారు.

జాతీయ విమోచన సైన్యాలు ఇంతవరకు దాదాపు 8 లక్షల శత్రు సైనికులను నిర్వీర్యులను చేశాయని, 120 అమెరికన్ వారి కీలుబొమ్మ కెటాలియన్లను తుడిచిపెట్టాయని, 6810 విమానాలను హెలికాప్టర్లను పడగొట్టడం గాని దెబ్బతీయడం గాని చేశాయని 1000కి పైగా సైనిక స్థావరాలను ధ్వంసం చేశాయని దాదాపు 800 వాహనాలను ముంచివేశాయని నిముక్త పాఠంలో వారాసంస్థ తెలియజేస్తోంది.

అమెరికన్ యుద్ధయంత్రం దిగజారిపోయిన ఈవియత్నామ్ యుద్ధపు ఊబిలో నుంచి బైటపడేందుకు ఏదో ఒకటి చేయవలసి వస్తోందని పరిశీలకుల వ్యాఖ్యానాలను బట్టి చూస్తే ఈ సమస్యపై అమెరికన్ ప్రభుత్వాధికారులు చాలా ఆందోళన చెందుతున్నట్టు కనబడుతోంది. ప్రస్తావనపు సైనికవాదులు అన్ని రకాల దుందుడుకు పథకాలను ప్రతిపాదిస్తున్నారు. ఉత్తరవియత్నామ్‌పై సైనిక దండయాత్ర జరపాలనిఅంటున్నారు. ఈపని కనక జరిగితే అది ఒక సమాదరం మైన అంతర్జాతీయ సంఘర్షణగా పరిణమించవచ్చు. "యుద్ధోన్మాదులకు" "శాంతివాదులకు" మధ్య ఊగిసలాడే "తటస్థ వర్గం" దక్షిణ వియత్నామ్‌కు ఇంకా ఎక్కువ అమెరికన్ సైన్యాలనుపంపడం అవసరమని అంటున్నారు.

కాని దక్షిణవియత్నామ్‌అడవులలో చంపబడే అమెరికన్ యువకుల సంఖ్య పెరుగుతోంది. ఇదిఅమెరికన్ ప్రజలలో బాషింగ్టన్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకతను ఆగ్రహాన్ని ఎక్కువ చేస్తోంది యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు ఊరేగింపులు, సమూహ రాజకీయవేత్తల యుద్ధ వ్యతిరేక ప్రకటనలు. సైన్యంలో చేరడానికి నిరాకరించడాలు ఎక్కువ అవుతున్నాయి. అమెరికన్ అధ్యక్ష ఎన్నికలు దగ్గరపడుతున్న వేళలో అదేదారిలో పున్న డెమాక్రాటిక్ పార్టి దీన్ని గురించి ఇప్పుడు ఆలోచించవలసి వస్తోంది.

మాజీ అమెరికన్ విదేశాంగ మంత్రి డలెస్ చెప్పిన పాత సిద్ధాంతం ఇప్పుడు పునరుద్ధరించబడుతోంది. అదేమిటంటే "ఆసియా వాసులకు వ్యతిరేకంగా ఆసియా వాసులచేత పోరాడబడాలి" వియత్నామ్‌లో జరిగేపోరాటమైన యుద్ధంలో కీలకమైన అమరదేశాల సైన్యాలను ఇంకా ఎక్కువగా దించడం ద్వారా దానికి ఒక అంతర్జాతీయరంగుపూసి అమెరికా నష్టాలను తగ్గించుకోడానికి గాను ఎక్కువ సమాదరకరమైన యుద్ధరంగాలలో ఉపయోగించడమే అమెరికా ప్రభుత్వపు పాము లాగ కనిపిస్తోంది దక్షిణ కొరియా సైన్యాలలో ఆ పనే చేశారు. అమెరికన్ సైనికుల కంటె దక్షిణ కొరియా సైనికులే ఎక్కువ మంది మరణించడం, గాయపడటం జరిగింది.

వెల్లింగ్టన్‌లో సీటో కూటమి సమావేశం, ఆతరువాత వియత్నామ్ యుద్ధంలో పాల్గొనే పడుదేశాల సమావేశం ఏర్పాటు చేయక కూడ అడుగేయవలసిన మరో విషయం ఏమ అమెరికన్ ప్రభుత్వం తమ మిత్రదేశాల నుంచి ఎంతమంది సైనికులు కావాలని కోరదల్చుకున్నదో అమెరికన్ ప్రతినిధి అంకెలతో సహా ప్రచురించడం "న్యూయార్క్ టైమ్స్" పత్రిక కథనం ప్రకారం ఆస్ట్రేలియాను 2000 మంది సైనికులను, తాయ్‌లాండ్‌నుంచి 7,000 మంది సైనికులను, దక్షిణ కొరియా ఇంకా కొన్ని వేల మంది సైనికులను పంపవలసిందిగా అమెరికా ప్రభుత్వం అడగబోతోంది. తమ దేశంలో పరిస్థితి బాగాలేదుగనుక దక్షిణ కొరియా ఇంకా అదనపు సైన్యాలను పంపడం కష్టమని సియోల్ ప్రభుత్వం ఆటోంది దక్షిణ కొరియాలో పరిస్థితి బ్రద్దలు కానున్న అగ్ని పర్వతంలాగవుందని పత్రికా దేశాల ప్రతినిధులు రాస్తున్నారు. దక్షిణ కొరియాలో అనేక ప్రాంతాలలో అమెరికన్ కీలుబొమ్మ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం తీవ్రరూపుదాల్చింది. ఇంగ్ ఖాన్ పార్టీ ప్రభుత్వం కూడా దక్షిణవియత్నామ్‌కు ఎక్కువ సైన్యాలను పంపడానికి ఇష్టపడటంలేదు ఎందుకనంటే అమెరికాకు లొంగిపోయే విధానానికి వ్యతిరేకంగా కాయ్‌లాండ్‌లో దేశభక్త ఉద్యమం బాగాబలపడుతోంది.

ఇతర దేశాలవారు తమ కోసంనిస్సు లోని జడి గిలను తిప్పి పెడతారని అమెరికన్ ప్రభుత్వం ఆడియాలు పెట్టుకుంటోంది. వెల్లింగ్టన్‌లో జరగబోయే సీటో కూటమి సమావేశం, వీడు రాజధానుల విదేశాంగ మంత్రుల సమావేశం తప్పకుండా చాలా చిక్కులను ఎదుర్కొనవలసి వుంటుంది అందుకోసం వారికి ఎక్కువ ధనాన్ని లంచంగా ఇవ్వడానికిఅమెరికాకాగానం చేయకుండా వుండటం కూడా అందుకు ఒక కారణం. అమెరికా తన ప్రచార సైనిక వ్యూహాలను అమలు జరపడానికి పూనుకోడం మూలంగా దాని కొళ్ళకం చాలా ఖాళీ అయిపోతోంది.

వేరుసెనగ నూనెపై పన్ను పెంచరాదని ప్రభుత్వానికి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18

వేరుసెనగనూనెపై వేరుసెనగ పిండిపైన పన్నును రెండుమడిమూడు శాతం వరకు పెంచడంవల్ల నూనె పరిశ్రమ దెబ్బతినగలదని రాష్ట్ర ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని హెచ్చరించినది.

అసోసియేషన్ వర్షకల్యాణ సమావేశానికి శ్రీ కొలాబ్రిలాల్ కపాడియా అధ్యక్షత వహించారు.

పన్ను పెంచవలదని కోరుతూ ముఖ్యమంత్రికి అసోసియేషన్ ఒక టెలిగ్రామ్ పంపించినది. మన రాష్ట్రం నుండి విస్తారంగా వేరుసెనగ నూనె పిండి ఎగుమతి అవుతున్నదని పన్ను పెంచితే వేరుసెనగ పప్పులు ఇతర రాష్ట్రాలకు రవాణా కావడం జరిగి, మన రాష్ట్రంలోని మిల్లులు మూతపడే ప్రమాదం ఉన్నదని అందువల్ల ప్రభుత్వానికి కూడా నష్టం రాగలదని టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు.

—:(*):—

స్వచ్ఛంద వైద్య సంస్థలకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18

కేంద్రఆరోగ్య కుటుంబనియంత్రణ, నగరాభివృద్ధి మంత్రిత్వశాఖ శాఖాపరమైన వ్యవస్థకు సహాయ నిధులు రేపటి 31 స్వచ్ఛంద వైద్యసంస్థలకు 6 లక్షల 31 వేల రూపాయలు యివ్వటానికి అమోదించి ది. ఈరోజున ఇక్కడ జరిగిన ఈ పథకం సమీక్షలో మొత్తం మనుదు 60లక్షల రూపాయలమేరకు గ్రాంట్లు పెట్టుకున్న 44 దరఖాస్తులను చర్చించారు.

కేంద్రఆరోగ్య కుటుంబనియంత్రణ నగరాభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ జి. ఎస్. మూర్తి అధ్యక్షత వహించారు.

అత్యవసర పరిస్థితులను కొనటానికి ఎక్స్‌రే పాట, నెబులైజర్, అనుపతి మందులు అల్బుటెరోల్, శస్త్రచికిత్స జరపటానికి పరికరాలు మొదలైనవి యేర్పాటు చేసుకోటానికి పేదవారికి తగు సౌకర్యాలు సమకూర్చటానికి గాను అదనంగా భవనాలు నిర్మించటానికి, మొదలైనవాటికి పథకాలు కావలసి వుంటాయి. మొదట్లో ఒక్కసారిగా జరిగే ప్రత్యేక ఖర్చులను తట్టుకోటానికి గాను ముఖ్యంగా స్వచ్ఛంద వైద్య సంస్థలకు ఆర్థిక సహాయం ఇవ్వబడుతుంది.

కుష్ఠు నివారణ కార్యక్రమాలకు కొనసాగించటానికిగాను యే ర్పాటు చేయబడిన చికిత్సాకేంద్రాలకూ, సర్వే విద్యా కార్యక్రమాలకూ మొదలైనవాటికిగాను ఆర్థిక సహాయం కోసం కట్టుకునే దరఖాస్తులను కూడా ద్రవ్య సహాయ సంఘం పరిశీలిస్తుంది.

—:(*):—

రేడియోలదొంగ అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (యు ఎన్. ఐ)

ఇండియా ప్రభుత్వ రేడియోలు, టేబుల్ ఫ్యాన్లు ఇతర విలువైన సామగ్రిని దొంగిలించాడనే నేరంపై అమ్మకపోలీసు అనే 20ఏండ్ల వ్యక్తిని సోమవారం నగరపోలీసులు అరెస్టుచేశారు పులావేజారీ ప్రాంతంలో దొంగతనం దమ్మంగా జరుగుతుందని పోలీసు డిప్యూటీకమిషనర్ (క్రైమ్) శ్రీ మొహమ్మద్ బీన్ మహమూద్ పత్రికా విలేకరులతో చెప్పారు. గత లో అతడు దొంగిలించిన కొన్నివస్తువులను అతని వద్దనుండి స్వాధీనం చేసుకున్నారు.

ప్రతివారం వక్తృత్వ పోటీల నిర్వహణ

కొడిపల్లి యువకుల నిర్ణయం

మెదక్ ఫిబ్రవరి 18

నర్సాపూర్ పంచాయతీసమితిపరిధిలో కొడిపల్లి గ్రామం లోనిలత కళా యువజన మండలి సర్వాధ్యక్షులు వేళ ఈ నెల 14వ స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మనోజ్ కుమార్ అధ్యక్షతనజరిగింది.

క్రీడా కార్యక్రమాల నిర్వహణకువలసిన నిధులను విరాళాలద్వారా సేకరించడానికి యువకులకొరకు ప్రతివారం వక్తృత్వ పోటీలు నిర్వహించడానికి సమావేశం నిర్ణయం గైకొన్నది.

ఈ నెల 28వ తేదీన ఆరోవిల్ కుశంకుస్థాపన

మద్రాసు, ఫిబ్రవరి 18

పాండిచేరికి మూడుమైళ్ళదూరంలో నిర్మాణం కానున్న ఆరోవిల్ ఉదయపురికు ఈ నెల 28వ తేదీన శంకుస్థాపన జరుగుతుంది.

50 వేల మంది నివసించడానికి వసతిగా ఉండే ఆరోవిల్ నిర్మాణానికి 200 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. అంతర్జాతీయ సాంస్కృతిక నగరంగా ఆరోవిల్‌ను అభివృద్ధి పరుస్తారు.

పార్లమెంటరీ బోర్డు సభ్యుల సూచనకు నిజలింగప్ప విముఖత

సరిహద్దు వివాదం జాతీయసమస్యకాదని ప్రకటన

కెంగుకూరు ఫిబ్రవరి 18 (యుఎన్ఐ)

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదం పరిష్కారానికి యావద్దేశ స్థాయిలో అందరికీ ఆమోదయోగ్యంగా ఉండగల విధానాన్ని అవలంబించడానికి మైసూరు ముఖ్యమంత్రి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప అనుకూలంగా లేరు.

ఈ సూచన ఎందుకు వచ్చిందోతనకు అర్థం కావడంలేదని ఆయనన్నిన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు.

సరిహద్దు వివాదంపై మహాజన్ నివేదికను యథాతథంగా ఆమోదించి అమలుజరపాలని తన నిశ్చితాభిప్రాయమని అయన చెప్పారు.

నిన్న జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో కొందరు సభ్యులు చేసిన సూచనలపై వాళ్ళాన్నిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

పన్నులు వసూలు చేసిన పంచాయతీలకు స్పెయర్ బహుమతి

భువనగిరి పంచాయతీ సమితి నిర్ణయం

భువనగిరి, ఫిబ్రవరి 18

భువనగిరి పంచాయతీసమితి గ్రామాలలోని రైతులకు ఇంజను ఎలక్ట్రిక్ మోటార్లు సరఫరా చేయడానికై పంచాయతీ సమితి వ్యవసాయ పశు సంవర్ధక శాఖల స్థాయీ సంఘం 27,177 రూపాయల మొత్తాన్ని మంజూరు చేసింది.

పన్నులు సూటికి నూరుపాళ్ళు వసూలు చేసిన ప్రతిగ్రామ పంచాయతీకి ఒక స్పెయర్ బహూకరించడానికి భువ

నూనెమిల్లులలో కనీస వేతనాల రేట్లు

ముసాయిదా ప్రతిపాదనల ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 18

ఈ క్రింది ముసాయిదా ప్రకటనను 1968 ఏప్రిల్ 22వ తేదీనుంచి ఈ తరువాత నుంచి పరిగణనలోకి తీసుకుంటారు. ఈ ప్రకటన విషయంలో పైన పేర్కొన్న తేదీ లోపుగా ఎవరి వద్దనుంచి అయినా ఏవైనా సూచనలు లేక అభ్యంతరాలు వచ్చినట్లయితే వాటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తుంది. సూచనలను, అభ్యంతరాలను హైదరాబాదు హిమాయత్‌నగర్‌లోని కార్మికశాఖ కమిషనరు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు హోంశాఖ స్పెషల్ సెక్రటరీకి పంపాలి.

ముసాయిదా ప్రకటన

1948వ సం.పు కనీస వేతనాలచట్టం కింద షెడ్యూలులోని 2వ షెడ్యూలు 8వ షెడ్యూలులోని 1వ పార్ట్ షెడ్యూల్ ద్వారా సంక్రమిస్తున్న అధికారాలను, పురస్కరించుకొని, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలివారిని సంప్రదించిన మీదట ఆంధ్రప్రదేశ్ గవర్నరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూనెమిల్లులలో పనిచేసే ఆయా పనివర్గాలలోని ఉద్యోగులకు దిగువ పేర్కొన్న విధంగా కనీస వేతనాల రేట్లను స్థిరీకరించారు. పరిరించారు. ఈ ప్రకటన అధికారిక గెజెట్‌లో ప్రచురింపబడ్డ తేదీ నుంచి ఈ కనీస వేతనాల రేట్లు అమల్లోకి వస్తాయి.

స్థిరీకరించిన కనీస వేతనాల రేట్లు: వెలకు, అర్హతలుగల వెలకు రూ. 250 లెబరేటరీ అసిస్టెంటు: రూ. 160, ఫిల్టర్లు: రూ. 85, ప్యాకర్లు రూ. 85, టిన్ కెన్టర్లు: రూ. 85.

పరిరించిన కనీస వేతనాల రేట్లు: వెలకు రిపైనరీ ఆపరేటర్లు: రూ. 160, సాక్సెటు ఎక్స్‌టాడన్ ప్లాంటు ఆపరేటరు: రూ. 160, హైడ్రోజనేషన్ పాంటు ఆపరేటరు: రూ. 160, నూనెమిల్లు మేస్త్రీ: రూ. 110, బాయిలర్ అటెండెంటు: రూ. 110, డెకార్టికేటర్ మేస్త్రీ: రూ. 110, ఫిట్టర్: రూ. 95, టర్నరు: రూ. 95, వెల్డర్: రూ. 95, ఎలక్ట్రీషియన్ రూ. 95, ఇంజన్ డ్రైవరు: రూ. 95, ఆయిల్ మన్: రూ. 85, గ్రీసర్: రూ. 85, పైర్మన్: రూ. 85, ఫిల్టర్ మన్: రూ. 85, ప్రెస్ మన్: రూ. 85, హమాలీలు: రూ. 85, కేజ్ వ్యారియర్: రూ. 75, గ్రౌండ్ నట్ వ్యారియర్: రూ. 75, గ్రౌండ్ నట్ కెర్నాల్ వ్యారియర్: రూ. 75, హస్క్ వ్యారియర్: రూ. 75,

విన్నోవర్: రూ. 85. స్వీపర్: రూ. 75. పైన నిర్దుష్టపరచబడని ఇతర మజ్దూరు: రూ. 75. క్లర్కు: రూ. 110, బంట్రోతు: రూ. 65, వౌకిదారు రూ. 65.

గమనిక: (1) వెలకల వేతనాల రేటును దినవరి వేతనాల రేటు క్రింద మార్చడానికై పైన పేర్కొన్న రేటును 30తో భాగించాలి. (2) పిల్లవానిని నియమించడం జరిగినప్పుడు అతను చేసే పని వర్గానికి పైన నిర్దేశించిన వేతనపు రేటులో 75 శాతంమొత్తం చెల్లించాలి (3) గడువునిర్ణయించడం జరిగినప్పుడు దినవరి వేతనపు రేటును గడువు దినముల సంఖ్యతో హెచ్చవేయడంద్వారా ఆకాలానికి కనిష్ఠవేతనపు రేటును నిర్ణయించాలి. (4) పీస్ పద్ధతి ప్రత్యేకమైన పని వర్గంలోని సహాయకులకు ఇతర విధంగా నిర్దిష్టపరచబడకుండా వుంటే ఆ పని వర్గానికి నిర్ణయించిన వేతనపు రేటులో 75 శాతం చెల్లించాలి. (5) పీస్ పద్ధతి వర్గంలో వేతనాలను భాగాల క్రింద చెల్లించే పద్ధతి అమలులో వున్నటయితే. ఆ వర్గానికి స్థిరీకరించిన కనీస వేతనపు రేటుకు తగ్గకుండా వేతనాలు చెల్లించాలి.

కల్వకుర్తిలో కవి సమ్మేళనం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 18

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తిలోని జిల్లాపరిషత్ హైస్కూలు ఆవరణలో ఇటీవల జరిగిన విద్యార్థికవిసమ్మేళనానికి ఆంగ్లభాషోపాధ్యాయులు శ్రీ టి.వి. విల్సన్ అధ్యక్షత వహించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న 17మంది విద్యార్థులలో కొందరు స్వీయకవితమ గానం చేసారు. మరికొందరు తాము రచించిన కథానికలు మొదలైనవాటిని చదివారు.

కావేరి బుచ్చయ్య (విద్యార్థి) వ్రాసిన పాడుకలియుగ కాలపరిమితి చాలా ఉంది. వచన కవితకు. ప్రథమ బహుమతి బి.కృష్ణారెడ్డి రచించిన వచన కవిత, ఆమె పిల్లకు ద్వితీయబహుమతి రుక్మిణీదేవి వ్రాసిన వేపచి వచ్చింది గేయానికి తృతీయ బహుమతి లభించాయి. స్కూలులోని తెలుగు పండితుడు శ్రీ బి జి వే పల్లి లక్ష్మీకాంతం పర్యవేక్షణ క్రింద విద్యార్థి కవి సమ్మేళనం కొనసాగింది. విద్యార్థి కవి సమ్మేళనం లక్ష్యాలు ఆశయాలను శ్రీ లక్ష్మీకాంతం వివరించి విద్యార్థులలో సాహిత్యంపట్ల అభిరుచి, ఆసక్తి కలిగించడంతోపాటు వారిలో రచనా సామర్థ్యాన్ని పెంపొందించడానికే దీనిని ఏర్పాటు చేసామన్నారు. ఒక వాడుకల్వకుర్తి కవుల కీర్తి గ్రామంగా భాసించిదన్నారాయన. తర్వాత ఆయన తాము రచించిన "హృదయఘోషణ" అన్న కవితనుగానం చేసారు. శ్రీ టి. కాయిరెడ్డి వందన సమర్పణ చేసారు.

ఆదయ్యనగర్ ఉపఎన్నికలో 5 నామినేషన్లు దాఖలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ఎ.యస్.యస్)

నికింద్రరాబాద్‌లో సత్యనారాయణపురం-ఆదయ్యనగర్ మునిసిపల్ నియోజకవర్గం ఉపఎన్నికలో పోటీకై వేడు దిగువ పేర్కొన్న ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు.

శ్రీయుతులు కె.పి. నారాయణ, బి.యస్. కాల్ రెడ్డి మైసయ్య, శంకర రావు, మంచాలరామయ్య నామినేషన్ పత్రాలు 23వ తేదీలోగా ఉపసంహరించుకోవచ్చు.

రేడియో లైసెన్సులు పొందడానికి గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

రేడియో, టెలివిజన్ లైసెన్సుల పునరుద్ధరణకుగాను కేంద్ర ప్రభుత్వం మరో మూడు నెలల గడువు ఇచ్చివేసి, ఏ విధమైన సర్చార్జీగాని లేకుండా ఏప్రిల్ నెలాఖరులోగా ఎప్పుడైనా లైసెన్సులు పొందడానికి ఇప్పుడు అవకాశం ఉన్నది.

రేడియో పెట్టుకు ఎప్పటి నుండో లైసెన్సు లేక పోయినప్పటికీ. ఇప్పుడు కలిగించిన సౌకర్యం ప్రకారం అధికంగా ఏమీ చెల్లించవలసినవని లేకుండా కొత్త లైసెన్సు పొందించవచ్చు.

గత సంవత్సరం తదితపాలా పిల్చింది తనిఖీలుచేసి లైసెన్సులేని లక్ష రేడియోలను పట్టుకొన్నారు. లైసెన్సులేకుండా ఉన్న ఇటువంటి రేడియోల సంఖ్య ఇంకా పది లక్షల లైసెన్సు ఉంటుందని అంచనా.

దేశంలో ఇప్పుడు 78లక్షల రేడియో లైసెన్సులు ఉన్నాయి గత 20సంవత్సరాలలో సంఖ్య 26 రెట్లు పెరిగినది.

వైద్య సహాయానికై సైగాన్ మంత్రి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు ఎన్ ఐ)

దక్షిణ వియత్నాం విదేశాంగమంత్రి శ్రీ ట్రామ్‌వాన్ దో నిన్న ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు.

దక్షిణ వియత్నాంపై ఈ మధ్య వియత్నాంగ్ గెరిల్లాలు పెద్ద ఎత్తున జరిపిన దాడి వివరాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి వివరించి పరిపాలనా యంత్రాంగాన్ని చేజిక్కించుకోవడంలో కమ్యూనిస్టుల లక్ష్యం ఏలా విఫలమైనదీ తెలియజేశారు. ఈ దాడిలో గాయపడిన వారికి సహాయపడటానికి మందులను, డాక్టర్లను పంపించవలసిందిగా శ్రీ దో భారత దేశాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

వాడుకొనని రుణానికి వడ్డీ చెల్లింపు

హైదరాబాద్, ఫిబ్రవరి18 (యుఎన్ ఐ)

మంచినీటి సరఫరా పథకంలోనం మార్కాపేట మునిసిపాలిటీకి జీవిత భీమా కార్పొరేషన్ ఇచ్చిన 10 లక్షలరూపాయల రుణాన్ని వాడుకొనడమైతేజరగలేదుకాని ఆ రుణానికి పాలీసా 64 వేల రూపాయల వడ్డీ చెల్లించుకోవలసిన భారం మాత్రం మునిసిపాలిటీకి తప్పలేదు.

మునిసిపాలిటీ ఆ పథకాన్ని చేపట్టడానికి అనుమతిని జారుచేసే విషయంలో రాష్ట్రప్రభుత్వ పనివాలయంలో జాప్యంవల్ల చేరుచాల కాబూకు నిధులు మూలుగుతూ ఉన్నవని చెబుతున్నారు.

వడ్డీ సొమ్ము ము ని సి పా లి టీ మొత్తం ఆదాయంలోనే ఎ డ వ వంతుకు సమానం.

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరికకు మార్గం సుగమం

ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీల మధ్య స్థూలంగా అంగీకారం

బ్రాసిస్, ఫిబ్రవరి 18 (రాయిటర్)

యూరోపు ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరడానికి మార్గం సుగమం చేసే ఒక ఆర్థిక ఒప్పందానికి ఫ్రాన్సు పశ్చిమ జర్మనీ స్థూలంగా అంగీకరించాయి.

ప్రెసిడెంట్ డి గాల్, పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ కిసింగర్‌లు రెండు రోజులుగా జరిపిన చర్చలలో ఈ ఒప్పందం రూపొందినది.

ఈ పథకం పశ్చిమ యూరోప్‌లో ఒక విధమైన స్వేచ్ఛావాణిజ్యమండలం ఏర్పాటుకు దారితీయవచ్చునని పశ్చిమ జర్మనీ ప్రతినిధి చెప్పారు.

దరఖాస్తుదారులు ఉమ్మడి మార్కెట్‌లో చేరడానికి గాని లేదా దానితో సంబంధాలు పెట్టుకొనడానికి గాని పూర్తిగా సిద్ధపడిన వెంటనే ఈమార్కెట్‌ను విస్తృతం చేయాలని ఉభయ ప్రభుత్వాలు కోరుతున్నట్టు ఫ్రాన్సు-జర్మనీలు చేసిన చతుర్థ మాత్ర ప్రకటన తెలుపుతున్నది.

ఇండియన్ యూనియన్ నుండి తమిళనాడువిమోచనలక్ష్యంతో ప్రచారానికి విద్యార్థులనిర్ణయం

మధురై, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

తమిళనాడులో హిందీ విధింపు పట్ల తమ వ్యతిరేకతను పునరుద్ఘాటిస్తూ మదురై విద్యార్థుల హిందీ వ్యతిరేక మండలి నిన్న ఇక్కడ తీర్మానించింది. "ఇండియన్ యూనియన్ నుండి తమిళనాడుకు విమోచనసాధించడమే" తమ లక్ష్యాన్ని ప్రచారం చేయడానికై విద్యార్థులు ప్రతి చోటా సమావేశాలు జరపాలని ఆ తీర్మానం ఆదేశించింది.

మండలి అధ్యక్షుడు శ్రీఆర్. ముత్తయ్య అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. 10 హైస్కూళ్ళ విద్యార్థుల ప్రతినిధులు జిల్లా అంతటి నుండి ఈసమావేశానికి వచ్చారు.

ఈ సమావేశం ఇంకా ఈక్రింది నిర్ణయాలు గైకొన్నది:-విద్యార్థులందరూ ఫిబ్రవరి 19నుండి తరగతులకు హాజరు కావాలి. మధురై జిల్లా హిందీ వ్యతిరేక ఆందోళన మండలి అనుమతిలేనిదే వారు ఆందోళన ప్రారంభించరాదు.

ఇండియన్ యూనియన్ నుండితమిళనాడుకు విమోచన కల్పించడమనే లక్ష్యాన్ని ప్రచారం చేయడానికై విద్యార్థులు విరివిగా పథకాలు వర్చాటు చేయాలి. జాతీయ పతాకావిష్కరణ పథకాలకు విద్యార్థులు బాయ్‌కాట్ చేయాలి. జాతీయ గీతాన్ని అలాపించడానికి తిరస్కరించాలి. జాతీయసమైక్యతా దినాన్ని స్వీకారానికి వారు నిరాకరించాలి.

ఇంతకు పూర్వం తెరపి చేసిన హిందీ బోర్డులపై తిరిగి హిందీలో వ్రాయనియరాదు. అలా జరిగితే విద్యార్థులు తిరిగి తెరపి వేయాలి. ప్రైవేటువిద్యా సంస్థలలో హిందీబోధన నిలిపివేయాలి.

కె. ఎన్. కట్జూకు మొరార్జీ జోహార్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (పి. టి. ఐ)

ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ బెంగుళూరు నుండి ఢిల్లీకి ప్రయాణం చేస్తున్న విమానం అనుకోకుండా ఇక్కడ తేగంపేట విమానాశ్రయంలో నేడు కొద్దిసేపు ఆగినది.

డాక్టర్ కైలాసనాథ్ కట్జూమృతికి సంతాపం ప్రకటిస్తూ శ్రీ మొరార్జీ దేశాయ్ ఇక్కడ ఆగిన సందర్భంలో ఒక సందేశం ఇచ్చారు.

డాక్టర్ కట్జూ మరణంతో దేశం ఒక ఉత్తమ పుత్రుని కోల్పోయినదనీ, న్యాయవాదిగా బాగా అర్జిస్తున్నరోజులలో ఆయన వృత్తిని విడనాడి స్వాతంత్ర్య సమరంలో దుమికారని శ్రీ మొరార్జీదేశాయ్ చెప్పారు. స్వాతంత్ర్యసముపార్జనానంతరంకూడా ఆయన వివిధరంగాల పదవులను అత్యంత దక్షతతో నిర్వహించారని ఉపప్రధాని జోహార్లు అర్పించారు.

మద్రాస్‌లో శాంతికి భంగం వాటిల్లినదనే ప్రచారం ఖండన

మద్రాస్, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

మద్రాస్‌లో డి.యం.కె. అధికారంలోకివచ్చి నప్పటి నుండి శాంతి భద్రతలకు భంగకరమైన పరిస్థితి ఏర్పడినదనే కాంగ్రెస్ ఆరోపణలను మంత్రి శ్రీ కరుణానిధి నిన్న అసెంబ్లీలో ఖండించారు.

జనవరి ఒకటవ తేదీ (ఇంగ్లీషు సంవత్సరాది) ఢిల్లీలోజరిగిన సంఘటనలతో పోలిస్తే మద్రాస్‌లో జరిగిన ఘటనలు అత్యల్పమైనవని ఆయన అన్నారు.

తూర్పు జావాలో సైనిక బలాల తిరుగుబాటు

జకార్తా, ఫిబ్రవరి 18 (ఎ. ఎఫ్. పి)

జనవరి మహార్తోపై నిక్షప్రభుత్వంపై తిరుగుబాటు జరిపిన 800 మంది పోలీసు, వౌకారళ. సైనిక సిబ్బందికై తూర్పు జావా అడవులలో ప్రభుత్వ బలాలు గాలిస్తున్నాయి.

తూర్పుజావాలోని మలాంగ్ స్థావరం నుండిఆయుధాలతో పారి గత వారంలో వారు తప్పించుకు పోయి తిరుగుబాటు జరిపారు.

తిరుగుబాటు వారులు మాజీ అధ్యక్షుడు సుకర్నో అభిమానులని సైనిక వర్గాల వారన్నారు.

అమెరికా విదేశ సహాయంలో పెద్దఎత్తున కోతతప్పని సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 18 (రాయిటర్)

అమెరికా విదేశీ సహాయ విధుల విని యోగంలో శీఘ్రమైన లోపాలు జరుగుతున్నట్లుగా బయట పడినందున ఈ ఏడు కాన్సస్ కోరే సహాయ విధులపై పార్లమెంటు పెద్ద ఎత్తున కోత విధించడం తథ్యమని తెలుస్తున్నది.

సైగాన్‌లో జరిగిన అనుమానాస్పదమైన లాజాదేవీలవల్ల దక్షిణ వియత్నామ్ ప్రభుత్వానికి సహాయంగా ఉద్దేశించిన ఆయుధాలు వియత్నాంగ్ చేజిక్కునట్లు బయటపడినది.

పాకిస్తాన్‌కు సరఫరాకై ఉద్దేశించిన 10 టన్నుల ఇనుపగొలుసులు మాంట్రియల్ రేవులో ఏళ్ళతరబడి పడి ఉన్నాయట.

వాణిజ్య మహాసభల ప్రతినిధులు హిమాలయ సందర్శన

విహారయాత్రా విమానసర్వీస్ ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

అఖిలభారతజ్యోతిమతి వాణిజ్య వ్యవహారాల మహాసభలకు హాజరౌతున్న ప్రతినిధులు నేడు హిమాలయ పర్వత శిఖరాలను వీక్షణంలో సందర్శించారు.

ఐ. ఎ. పి నేడు ప్రారంభించిన హిమాలయాల సందర్శన విహార యాత్ర తొలి విమానంలో మహాసభ ప్రతినిధులను తీసుకువెళ్ళి హిమాలయ పర్వతశిఖరాలమధ్యనుంచి ఢిల్లీకి తీసుకువచ్చారు. ఈవిహారయాత్ర విమానంలో హిమాలయపర్వతశిఖరాలను సందర్శించి రెండుగంటలలో తిరిగిరాజధానికి రావచ్చు. టిక్కెట్టు 150రూపాయలు మాత్రం. ఈ విహారయాత్ర ప్రజాదరణ పొందిన పక్షంలో శాశ్వతంగా విమానాలను ప్రవేశ పెట్టగలమని ఐ.ఎ.ఎ. ప్రతినిధి చెప్పారు.

ప్రధాని, రాష్ట్రపతి రాక సందర్భంగా బెంగాల్ ప్రతిపక్షాల ప్రదర్శన

కలకత్తా ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

భోస్ మంత్రివర్గాన్ని ఈనెల20తేదీలోగా తొలగించకపోతే ఆరోజున ఇక్కడికి రానున్న రాష్ట్రపతి జాకీర్ హుసేన్ ప్రధాని ఇందిరాగాంధీల ఎదుట ప్రదర్శనలు జరపాలని బహిరంగఘటన నిర్ణయించినది.

డాక్టర్ పి. సి. భోస్ మైనారిటీ వర్గ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెనారిటీ పక్షాల సమాన. ప్రతిపక్షాల తరపున ఈ ప్రదర్శనలు జరుగుతాయని ఫ్రంట్ వివరించినది.

పంటల హామీపై ఋణాలిచ్చే పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

పండించే పంటలను తనఖాగా పెట్టుకుని రైతాంగానికి ఋణాలిచ్చేందుకు వీలుకల్పించే పథకాన్ని. ఇంతవరకు దేశంలోని 11 రాష్ట్రాలలో ప్రవేశపెట్టారు. ఈ పథకం ప్రకారం, పెర్సేరు పంటలను పండించడానికి కాగలదని అంచనా వేసిన ఖర్చులనుబట్టి. ఆయా రైతులకు ఉండే ఖర్చును మదింపు కడతారు. తిరిగి చెల్లించేందుకు ఆయా రైతులకుగల సోమతనుబట్టి. ఈఋణాలను నగదుగానూ, వస్తు రూపేణామాముట్టచెపుతారు.

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ మద్రాసు, మధ్యప్రదేశ్, మైసూర్, మహారాష్ట్ర, ఒరిస్సా.పంజాబ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, రాష్ట్రాలలో పంటలపై ఋణాలిచ్చే పథకాన్ని ప్రవేశపెట్టారు. అస్సాం, బీహార్, జమ్ము—కాశ్మీర్, హర్యానా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో కొనసాగిన్నా. ప్రదేశాలలో కూడా దీనిని అమలు జరుపుతున్నారు

ధరల పెరుగుదలపట్ల ఆగ్రహంతో అంబాన్ మార్కెట్‌పై ప్రజలదాడి

జకార్తా, ఫిబ్రవరి 18 (రాయిటర్)

అధికధరలకు వ్యతిరేకంగా ఇండోనీషియాలోని మొలుక్కాసీ దీవులరాజధాని అంబాన్‌లో మొన్న ప్రదర్శన జరిగిన సందర్భంలో వేలాది మంది ప్రజలు మార్కెట్‌పై దాడి జరిపి సుమారు వందదుకాణాలను దగ్ధం చేసారు

ప్రజల ఆగ్రహావేశాలనుచూసి భీతిచెందిన దుకాణయజమానులు ఆ ప్రదేశం నుండి పలాయనం చిత్తగించారు.

ఢిల్లీలో చట్టబద్ధమైన రేషనింగ్ సడలింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (పి. టి. ఐ)

ఈనెల 21వ తేదీనుండి ఢిల్లీలో చట్టబద్ధమైన రేషనింగును సడలిస్తున్నారు.

ఫిబ్రవరి 21నుండి- చుట్టుపక్కల పల్లెప్రాంతాలనుండి గోధుమ మరియాన్ని దిగుమతి చేసుకొనడానికి అనుమతించాలని ఢిల్లీపాలకవర్గం నిర్ణయించినది.

చట్టబద్ధమైన రేషనింగ్ లేకపోయి నప్పటికి ఇప్పటివలె రేషనింగ్‌పద్ధతిలో ఆహారధాన్యాల సరఫరా కొనసాగుతుంది.

విధినిర్వహణలో మృతి చెందిన ఎక్సైజ్ ఉద్యోగికి అవార్డు

బొంబాయి, ఫిబ్రవరి 18 (యు ఎన్ ఐ)

విధినిర్వహణలో తుపాకి కాల్పులకు గురిఅయి మరణించిన సెంట్రల్ ఎక్సైజ్ అధికారి సతికి రాష్ట్రపతి అవార్డును ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఇక్కడ ప్రదానంచేశారు.

గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో దొంగరవాణా దారులతో ఘర్షణలో తుపాకి కాల్పులవల్ల సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జయంత్ పేశారామ్ మరణించారు.

28న సమ్మెకుగుజరాత్ బ్యాంక్ ఉద్యోగుల నిర్ణయం

సూరత్, ఫిబ్రవరి 17 (యు. ఎన్. ఐ.)

గుజరాత్‌లో బ్యాంకు ఉద్యోగులంతా యీనెల 28వ తేదీన బ్యాంకుల సామాజిక నియంత్రణ పథకంపట్ల నిరసనగా ఒకరోజు సమ్మె చేయాలని బ్యాంకుల ముందు ప్రదర్శనలు జరపాలని నిర్ణయించారు.

మహా గుజరాత్ బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య యీ నిర్ణయాన్ని ప్రకటించినది.

రష్యన్ నౌకాదళాధిపతి ఢిల్లీరాక

బొంబాయి, ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

బొంబాయిలో రెండు రోజుల పర్యటన ముగించుకుని రష్యన్ నౌకాదళాధిపతి అడ్మిరల్ ఎస్. గోర్షకొవ్ నిన్న ఐ.ఎ.ఎఫ్. విమానంలో న్యూఢిల్లీ వెళ్ళారు.

ఆయనకు వీడ్కోలు చెప్పినవారిలో బొంబాయిలో ఫ్లాగ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ ఎస్. ఎమ్. నందా కూడా ఉన్నారు.

'జవాహర్' బ్రిడ్జికి ప్రారంభోత్సవం

అలహాబాద్, ఫిబ్రవరి 18 (పిటిఐ)

అలహాబాద్ పవిత్రమైన గంగానదిపై రెండున్నరకోట రూపాయలవ్యయంతో నిర్మించిన "జవాహర్" రోడ్డు వంతెనను కేంద్రరవాణాశాఖ ఉపమంత్రి శ్రీ భక్త దర్శన్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఆసియాలోకెల్లా ఆవంతెన పొడవైనది.

పునరావాస పథకాల అమలుకు చర్యలు

కలకత్తా, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

పశ్చిమబెంగాల్‌లో పునరావాస కార్యక్రమాలపరిశీలనకై శ్రీఎన్.సిఛటర్జీ అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నతాధికార సంఘం తమ నివేదికలో సూచించే చర్యలను మూడు నెలల్లోగా అమలు జరపవలసిందిగా కేంద్రాన్ని అభ్యర్థించాలని నిర్ణయం గైకొన్నది.

నిర్వాసితులకు సాంకేతిక శిక్షణ పథకాలపై ప్రత్యేక బృందం సమర్పించిన నివేదికను ఈసంఘం నిన్న పరిశీలించినది

బాలికను హత్యచేసిన నేరంపై యావజ్జీవ కారాగారశిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18

యాదమ్మ అనే రెండు సంవత్సరాల బాలికను హత్యచేసిన నేరంపై పట్టి బాగులపల్లి జాన్తప్పుడు నరసింహారెడ్డి యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ అదనపు సెషన్స్‌జడ్జి తీర్పు చెప్పారు.

దూడపాడవడంవల్ల బాలిక మరణించినదనే నమ్మకాయి వాదాన్ని పోలీసు క్యూషన్‌లో ఖండించారు.

తన భార్యకు పూర్వ వివాహంలో పుట్టిన కుమార్తెను పోషించవలసిన బాధ్యత తప్పించుకొని, వైవాహిక జీవితంలో అడ్డంకులు లేకుండా చేసుకోవాలనే ఉద్దేశ్యంతో యీ బాలికను ముద్దాయి హత్య చేసినట్టు ఆరోపించారు.

సింగపూర్ ఎన్నికలలో కువాన్ పార్టీకి విజయం

సింగపూర్, ఫిబ్రవరి 18 (ఎ.పి)

సింగపూర్ పార్లమెంటులోని 58 స్థానాలలో 51స్థానాలు గెలుచుకొనడం ద్వారా ప్రధాని లీకువాన్‌యూ వాయకత్వాన్నతల యాక్షన్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చింది.

రాజమండ్రిలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ.)

హిందీవ్యతిరేక ఆందోళనసాగిస్తున్న విద్యార్థులు డిసెంబర్ రైలుబళ్ళను ఆపివేసి రైల్వేఆస్తులకు నష్టం కలిగించడాన్ని పురస్కరించుకొని యీ నెల 29వ తేదీవరకు రాజమండ్రిలో నిషేధాజ్ఞలను ప్రకటించారు.

డిసెంబర్ కారు టికీలను, తలుపులను పగులగొట్టారని పోలీసుప్రధాన కేంద్రానికి సమాచారం అందినది.

ఆందోళనను నిరవధికంగా కొనసాగించే సమస్యపై రాజమండ్రి విద్యార్థులలో విభేదాలు ఉన్నాయి.

విశాఖపట్టణం వైద్యకళాశాల విద్యార్థులు సోమవారం నుండి నిరాహారదీక్ష విరమించాలనినిర్ణయించారు.

చిత్తూరులో సుమారు 300 మంది విద్యార్థులు రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద దీపాలుపగులగొట్టారు. కాళహస్తి విద్యార్థులు అక్కుర్తికివెళ్ళే టెలిఫోన్ తీగలు తెంచివేసారు. కాళహస్తిలో పి.యు.సి. విద్యార్థి నిరాహారదీక్షకూర్చొనసాగిస్తున్నారు.

హిందుపూర్ హైస్కూలు విద్యార్థులు ఇంకాతరగతులకు హాజరుకానడం లేదు.

పురుషులకు ప్రత్యేకమైన షాపు

సూటింగు * షర్టింగులకు * టెరిన్ * పుల్లెన్

కొటన్‌లలో కొత్త స్టాకు వచ్చింది

ఎచ్. ఎమ్. హుసేన్

క్వాలిటీ డ్రాపర్స్

ఫోన్: 72883 మహాత్మాగాంధీరోడ్-సికింద్రాబాద్

Khan & Sons.

లాభదాయకం, అధునాతనం అయిన చిన్న తరహా

కుటీర పరిశ్రమకొద్దిపెట్టుబడితో ప్రారంభించండి

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగానూ, సహాయ పరిశ్రమగానూ లఘుపరిశ్రమ ప్రారంభించదలుచుకున్నవారు "అధునాతన కుటీర పరిశ్రమలు" అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు. ముడిపదార్థాలు దొరకుతోటు, యంత్రాలు వాయిదా పద్ధతిని తెప్పించుకోవడం, లఘుపరిశ్రమలకు ప్రభుత్వసహాయం వగైరా యెన్నో విషయాలు దీనిలోవున్నాయి. 960 పుటలు, 350 బొమ్మలు, గుడ్డబైండ్ ప్రతిధర రూ. 15-50, తపాలా ఖర్చు రూ. 2-00. ఇతర ప్రతులు: ఇంగ్లీషు. మరాటి రూ. 15-50, హిందీ రూ. 16-00, గుజరాతి, మలయాళం, తమిళం, కన్నడం రూ. 16-00.

COTTAGE INDUSTRY (AFN-24),P.B. 1262, Behind Recruiting office Near Red Fort, Jamuna Road, Delhi-6, Telephone: 262835

వివాహములకు

ప్రత్యేకంగా

బనారస్, ధర్మవరం, కాంచీపురం, బెంగుళూరు, వెంకటగిరి, గద్వాల్ చేనేత

చీరెలు

ఇప్పుడే వచ్చినవి

బాంబే బజార్

ఆబిడ్ సర్కిల్, స్టేషన్‌రోడ్, హైద్రాబాద్

విస్తృతం చేస్తున్నాము!

మైకో నగరానికి వస్తుంది!

హైదరాబాద్ నగరంపైన ఎలప్పుడు మా దృష్టి వున్నది. కనుక మేము నగరానికి వచ్చి పరిస్థితి తిలకించి హైదరాబాద్‌లో ఒక బ్రాంచి తెరచి దీని ద్వారా అత్యంత నైపుణ్యవంతంగా ఆంధ్రప్రదేశ్ పురోభివృద్ధికి సేవచేయుటకు సిద్ధంగా వున్నాము.

ప్రఖ్యాతి గాంచిన "మైకో" ఇన్‌సెక్టిసైడిస్, రాడెంటిసైడిస్, పెస్టిసైడిస్, పీడిసైడిస్‌ల తయారు చేస్తూ వ్యవసాయానికి అనేక సంవత్సరాలుగా "మైకో" అద్భుతమైన సేవ చేస్తున్నది. పంటలకు శత్రువులైన క్రిముల సంహరించి అనేక ఎకరాల ఫలసాయాన్ని అందించుటలో కర్షకునికి తోడ్పడుచున్నది.

హైదరాబాద్‌లో మా నూతన కార్యాలయ ప్రారంభంతో నగరానికి, చుట్టుపట్ల ప్రాంతాలకు, తెలంగాణ, ఇతర ప్రాంతాలకు సేవచేయుటకు పదవకాశం లభించింది. అత్యంత సమీపం, అత్యుత్తమమైన సర్వీసు మరియు ఆహార-క్రిముల నిర్మూలనకు తగియున్నది.

మైసూరు ఇన్‌సెక్టిసైడిస్ కంపెని (ఆంధ్ర)

స్మాల్ నెం: 22 లాల్‌బహదూర్ స్టేడియం.

పి. బి. నెం. 243, హైదరాబాద్

మా విజయవాడ కార్యాలయం

పి. బి. నెం 546

18 257, పాపయ్యవీధి, గాంధినగర్, విజయవాడ-3

కువైట్-భారతదేశాల మధ్య రేడియో టెలిఫోన్ సౌకర్యం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18

కువైట్-భారతదేశాల మధ్య తొలిసారిగా ఏర్పాటైన రేడియో టెలిఫోన్ సౌకర్యాలకు ఈనెల 19వ తేదిన కమ్యూనికేషన్లు, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ ప్రారంభోత్సవం జరుపుతారు. కువైట్‌తో ఇటువంటి సౌకర్యంఏర్పడడంతో పశ్చిమ ఆసియాలోఅన్ని పెద్దదేశాలకూ భారతదేశానికిమధ్య ఎలాయెక్కేరేడియో టెలిఫోన్ సౌకర్యం కల్పించడం జరిగింది. ఇప్పటికి ఇటువంటి సౌకర్యం ఇరాన్, బాగ్దాద్ ఇరాక్, సౌదీ అరేబియా, బ్రహ్మన్ భారతదేశాల మధ్య కల్పించారు. కువైట్-భారతదేశాల మధ్య ఇటీవల వాణిజ్యం పెంపొందుతున్న కారణంగా ఈ సౌకర్యం కల్పించడం అవసరమైంది. ఇందుకు మొదటి మూడు నిముషాలకు రూ. 39 లు

వియత్నాంగ్‌కు సహాయం చేస్తున్నట్టు కాసిగిన వెల్లడి

మాస్కో ఫిబ్రవరి 18 (ఎ. ఎఫ్. పి)

దక్షిణ వియత్నామ్‌లో అమెరికన్ బలాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న వియత్నాంగ్‌కు రష్యా సహాయం చేస్తున్నదని ప్రధాని కోసిగిన్ తొలిసారిగా వెల్లడించారు.

అమెరికాకు వ్యతిరేకంగా వియత్నామ్ ప్రజలకు సహాయం చేస్తున్నట్టు రష్యా ఇంతకాలంగా వాదిస్తూ వచ్చింది.

మిన్స్క్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ రష్యాతదితర సోషలిస్టు దేశాలు పరపరా చేసిన ఆధునిక ఆయుధాలతో వియత్నాంగ్ బలాలు పోరాడుతున్నాయనేది రహస్యమేమీ కాదని ఆయన అన్నారు.

అమెరికాకు నియత్నామ్‌లో సైనిక విజయంలభించడం అసాధ్యమని ఆయన అన్నారు.

బూర్గంపాడు సమితి సమావేశం

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, ఫిబ్రవరి 18

బూర్గంపాడ్ సమితి సర్వసభ్యత్వ సమావేశంలో ఖమ్మం జిల్లాకలెక్టరు శ్రీ అమ్జద్ అలిఖాన్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి లోర్లు స్థాపించడానికి గల కారణాలను తెలియజేయుచూ సమ జీవాభివృద్ధికై జరిగిన కృషిని జాతీయ విస్తీర్ణ కార్యక్రమం, సమాజికాభివృద్ధి కార్యక్రమాలు, పంచాయితీ రాజ్య స్థాపితం గురించి వివరించారు.

బూర్గంపాడ్ సమితి సర్వసభ్యత్వ సమావేశం బూర్గంపాడ్ సమితి కార్యాలయంలో జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ టి. వెంకటప్పయ్య అధ్యక్షతవహించారు.

జనాభా పెరుగుదలను నిరోధిస్తూ వ్యవసాయోత్పత్తిని పెంచవలసిందిగా, సమావేశంలో మాట్లాడుతూ కలెక్టరు సభ్యులను కోరారు. వ్యవసాయోత్పత్తిలో కావలసిన ఎరువులు నిత్తనాలు సరఫరాచేస్తూ కావలసిన టెక్నికల్ సహాయాన్ని ఉత్పత్తిని ఎక్కువ చేయుటలో అందజేయుటకు సిద్ధంగా యున్నట్లు అభయమిచ్చారు. ముందుగానే తను అక్కరలను తెలుపవలసిందిగా ఆదేశించారు. గోదావరి ఒడ్డుమట్టిలో పైప్రాంతాలు కొన్న అధికంగా పండే అవకాశాలున్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

కొత్త పెంపకం ద్వారామా, కూరగాయల తోటల ద్వారాను తను ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవచ్చని కలెక్టరు తెలిపారు.

తరువాత గ్రామ పంచాయితీలలో పన్నుల వసూళ్ళను తనిఖీ చేసారు. పంచాయితీ వర్ప్ పంచ్‌లు తమ సమితిలో 1200 ఎకరాలకు మేర పైప్రాంతాలు వరిని, 155 ఎకరాలకు మేర కొన్నను పండిస్తామని కలెక్టరుకు వాగ్దానం చేసారు.

సమావేశం ప్రారంభంలో స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన సహాయులనుస్మరణార్థం రెండునిమిషముల నేపు మౌనాన్ని పాటించింది.

జిల్లాలో అభివృద్ధికి పంచ దించిన అందరు అధికారులు యీసమావేశంలో పాల్గొన్నారు.

నేడే కొరియా సంయుక్త పర్యవేక్షక సంఘ సమావేశం

పియోంగ్ యాంగ్ ఫిబ్రవరి 18 (ఎ పి.)

ఉత్తర కొరియా అభ్యర్థనను పురస్కరించుకొని సైనిక పర్యవేక్షణ సంయుక్త కమిషన్ సమావేశం రేపుజరుగనున్నదని సమితి పర్యవేక్షకుల కార్యాలయం నేడు ప్రకటించింది.

అమెరికన్ ప్యూబ్లో నౌకను ఉత్తర కొరియా నిర్బంధించిన దరిమిలా, కమిషన్ సమావేశం జరగడం ఇది మూడవ పర్యాయం. ఇదివరకు అమెరికా, ఉత్తర కొరియా సైనిక అధికారుల సర్వరహస్య చర్చల కోసం 7 పర్యాయాలు సమావేశమైనారు.

"యుద్ధవిరమణఉల్లంఘన లగురించి చర్చ జరపడానికి కమిషన్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఉత్తర కొరియా కోరినదని ఆ ప్రకటనలో తెల్పారు.

వ్యాయామ శిక్షణకై జైపూర్‌లో సదస్సు

జైపూర్, ఫిబ్రవరి 18 (యుఎన్ఐ)

వ్యాయామశిక్షణపై మార్చి 1నుండి ఇక్కడ జరుగనున్న అఖిలభారత సదస్సులో 60 విశ్వవిద్యాలయాలకు చెందిన 200 మంది ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సదస్సు మూడు రోజుల పాటు జరుగుతుంది.

ఈ సదస్సును నిర్వహిస్తున్న రాజస్థాన్ యూనివర్సిటీ క్రీడామండలి ఫిబ్రవరి 25 నుండి మార్చి 3వ తేదీ వరకు క్రీడా సామగ్రిలో తత్సంబంధమైన వస్తుశాల ప్రదర్శనాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నది.

రైలు ప్రయాణీకుల భోజన సదుపాయాల పద్ధతిలో మార్పు

పార్లమెంటరీ కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

ట్రెయిన్‌లలో రైల్వే శాఖద్వారా భోజన సదుపాయాలను నిర్వహించే పద్ధతికి స్వస్తి చెప్పాలని ప్రయాణీకుల సౌకర్యాల పరిశీలనకై నియమించిన పార్లమెంటు ప్రతినిధుల సంఘం సిఫార్సు చేసింది.

రైల్వేల సహాయమంత్రి శ్రీ పరిమళఘోష్ శాయకశ్వాసగల యీ సంఘం నివేదికను రైల్వేమంత్రి శ్రీ పూజాబాకు సమర్పించినది.

ప్రస్తుతం రైళ్ళలో వంటలకై ఒక బోగీ, వడ్డనలకై మరొక బోగీ బయలు డైనింగ్ కారులో వండిన పదార్థాలు నిల్వచేసి వేడి ఉంచే "హాట్ చేంబర్" ఏర్పాటు చేయాలని కమిటీ సిఫార్సు చేసినది దీనివల్ల ఎక్కువమంది ప్రయాణీకులకు ఒకేసారిగా వడ్డన చేయడానికి వీలు ఉంటుంది.

ప్రధాన మార్గాలలో అన్ని మూడవ తరగతి స్లీపర్ బోగీలతో ప్రత్యేక ట్రెయిన్లు నడపాలనికూడా సూచించినది.

రైల్వే సేవలలో మూడవ తరగతి ప్రయాణీకులకు విశ్రాంతి మందిరాలు నిర్మించాలనికూడా సిఫార్సు చేసారు.

—:(*):—

మద్రాసులో కాంగ్రెస్ అధ్యర్యాన 25న పౌర హక్కుల దినం

మద్రాసు, ఫిబ్రవరి 18

మద్రాసు దక్షిణాది జిల్లాలలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం పర్యటన సందర్భంలో జరిగిన అల్లరులపట నిరసనగా ఈనెల 25వ తేదీన పగలు ఉపరేగింపులు జరపాలని రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించినది.

రాష్ట్రంలో ఇటీవల జరిగిన సంఘటనలవల్ల ప్రజాస్వామ్యానికి ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతున్నదని. డి. యమ్. కె. ప్రభుత్వం ఈ విషయంలో ఎట్టి చర్యలు గైకొనడంలేదు కాబట్టి ఈ సంఘటనలను డి. యమ్. కె. కారణమని భావించవలసి వస్తున్నదని రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం అభిప్రాయపడినదీర్మానంలో పేర్కొన్నారు.

ఎక్కువ వేగంతో పయనించే ట్రెయిన్లు ప్రవేశపెట్టే యోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

అత్యంత వేగంగా పయనించే ట్రెయిన్లను ప్రవేశపెట్టే ఉద్దేశంతో రైల్వే ఇటీవల కొన్ని పరీక్షలు జరిపాయి.

బాగపూర్ నుండి హౌరాకు వెళ్ళే ట్రెయిన్‌ను గంటకు 125 కిలోమీటర్ల వేగంగా నడపగలిగారు.

ఆరుబోగీలతో కూడిన ఆ ట్రెయిన్ డీసెల్ ఇంజెన్ సహాయంతో 1131 కిలోమీటర్ల దూరం 12 1/2గంటలలో పయనించింది. దారిలో ఆరు చోట్ల మొత్తం అరగంటసేపు ఆపడం జరిగింది.

హౌరా బొంబాయి మెయిల్ ఇదే మార్గంలో అదే దూరం పయనించడానికి 22 1/2 గంటలు పడుతున్నది.

అవినీతి నేరాలపై 38 మంది గెజిటెడ్ అధికారులపై కేసులు

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

అవినీతి దుష్ప్రవర్తన ఆరోపణలపై 88 మంది గెజిటెడ్ అధికారులు 175 మంది ఇతర ఉద్యోగులపై గత డిసెంబరులో 160 కేసులు పెట్టినట్టు కేంద్ర నేర పరిశోధనశాఖ పోలీసు అధికారుల మంత్రి సమాచారం అందింది.

ఆరోపణలకు లోనైన వీరిలో ముగ్గురు గెజిటెడ్ అధికారులు 101 మంది ఇతర ఉద్యోగులపై 96 కేసులను పెట్టడమైనది. వారు పనిచేస్తున్న శాఖల పరంగా వారిని శిక్షించడం జరిగింది.

ఆరోపణలకు గురిఅయిన గెజిటెడ్ అధికారులను మందలించడం హెచ్చరిక చేయడం జరిగింది. ఐదుగురు నాన్ గెజిటెడ్ ఉద్యోగులను ఉద్యోగాల నుండి బర్తరఫ్ చేసారు. ఏడుగురిని ఉద్యోగాలనుండి తీసివేసారు. ఇద్దరిని వారి ఉద్యోగాలనుండి తొలగించారు. ఒక ఉద్యోగి చేతబలవంతంగా ఉద్యోగంనుండి పదవీవిరమణ చేయించారు. ఒకఉద్యోగి ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాడు. ఏడుగురు ఉద్యోగులకు హోదాను వేతనంలో 5 రూపాయలను తగ్గించారు. 40 మందికి ఇంక్రిమెంటు నిలివేసారు. 38 మందిని ఇతర విధాలుగా శిక్షించడమైనది. జాతీయభవనాల నిర్మాణాల కార్పొరేషన్‌కు చెందిన ఒక వెఖనల్ ఆఫీసరు ఒకకంట్రాక్టరువద్ద 200రూపాయలు లంచం తీసుకొంటుండగా ఆయనను పట్టుకొన్నారు.

ఈనెల 24న పత్రికా సిబ్బంది సంఘాల సంయుక్త సమావేశం

హైదరాబాద్‌లో జరుగుతుందని యస్. బి. కోల్పే ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18 (పి.టి.ఐ)

వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య, జర్నలిస్టేతర పత్రికా సిబ్బంది సమాఖ్య, పి. టి. ఐ ఉద్యోగుల సంఘం, యు. ఎన్. ఐ. సిబ్బంది సంఘం కార్యవర్గాల సంయుక్త సమావేశం ఈ నెల 24, 25 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుంది.

కనీసవేతనాల ఉత్తర్వు అమలుకై భవిష్యత్తులో గెజిటవలసిన చర్యలను గురించి ఈసమావేశంలో నిర్ణయిస్తారని పత్రికా సిబ్బంది సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ శ్రీ యస్. బి. కోల్పే ప్రకటించారు.

కనీసవేతనాల ఉత్తర్వు అమలు విషయమై చర్చించడానికి యజమానుల ప్రతినిధులు, సిబ్బంది ప్రతినిధుల సంయుక్త సమావేశాలు త్వరలో జరుగుతాయని కేంద్రకార్మిక మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు ఈ సమావేశాలలో పరిశీలకులుగా పాల్గొంటారని శ్రీ కోల్పే ప్రకటించారు.

అదనపు శిస్తుకోసం నోటీసులు ఇవ్వకంటానే రైతుల ఆస్తుల జప్తు

రాష్ట్రకిసాన్ సమ్మేళనం నాయకుని ఆరోపణ

హైదరాబాదు ఫిబ్రవరి 18 (ఎ. ఎన్. ఎస్.)

రైతులకు 1967వ సంవత్సరపు భూమిశిస్తు హెచ్చింపుచట్టంలోని 7వ సెక్షన్ కింద నోటీసులు జారీచేయకుండానే వారి ఆస్తులను అధికారులు జప్తుచేస్తున్నట్టు వివిధజిల్లాల నుండి తమకు పెక్కు ఫిర్యాదులు వస్తున్నాయని రాష్ట్రకిసాన్ సమ్మేళనం అధ్యక్షుడు శ్రీ పి. రాజగోపాల్ నాయుడు నేడు ఇక్కడ చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పై నోటీసు చట్టానికి విరుద్ధమైనదే కనుక అది చెల్లనేరదని ఆయన అన్నారు.

కేరళ ప్రైవేటు కాలేజీ టీచర్ల సమ్మె విరమణ

ట్రివేండ్రం, ఫిబ్రవరి 18

కేరళలో ప్రైవేటు కాలేజీల అధ్యాపకులు వారం రోజులుగా జరుపుతున్న సమ్మె నేడు విరమించారు.

అఖిల కేరళ ప్రైవేటు కాలేజీల అధ్యాపకుల సంఘం కార్యాచరణ సమితి నిర్ణయాన్ని అనుసరించి ఈ విరమణ జరిగినది. ప్రైవేటు కాలేజీల అధ్యాపకుల ఉద్యోగాలకు దక్షిణ, న్యాయమైన పర్యేక్షణ నిబంధనలు ఉండే విధంగా ప్రస్తుతం సెలక్ట్ కమిటీ పరిశీలనలో ఉన్న కేరళ యూనివర్సిటీబిల్లులో అవసరాలు కల్పిస్తామని హామీని పత్రకంగా అమలుచేయించడానికి ప్రభుత్వం అవసరమైన అధికారాలుకూడా పొందుతుందని విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చారు.

అధ్యాపక సంఘానికి మంత్రి ఇచ్చిన హామీ ప్రభుత్వ ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసినది.

ప్రైవేటు కాలేజీలలో పనిచేస్తున్న వాలుగువేలమంది అధ్యాపకులలో అత్యధిక సంఖ్యాకులు ఫిబ్రవరి 12నప్రారంభమైన ఈసమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె ఫలితంగా పెక్కు కాలేజీలు మూతబడ్డాయి.

అధ్యాపకులు తిరిగి పనిలో చేరాలని కార్యాచరణ సమితి కోరినది. సమ్మె కాలంలో విద్యార్థులకు కలిగిన నష్టాన్ని భర్తీచేయడానికి వీలుగా శనివారం రోజులైనా పరీక్షలకు హాయిదాచేయాలని ఈసమితి యూనివర్సిటీకి విజ్ఞప్తి చేసినది.

అధ్యాపకులపై ఎక్కడైనా కక్ష సాధించడం జరిగితే దానిని ప్రతిఘటిస్తామని ఈ సమితి పేర్కొన్నది.

పరయాజమూల్యము అధ్యాపకులపై కక్షసాధనకు పూనుకోదని ఆశిస్తున్నామని ప్రభుత్వం కూడా ప్రకటించినది.

ఎస్.ఎస్.పి. నిర్ణయం

(1వ పేజీ తరువాయి)

సినదని ఆయన అన్నారు.

శ్రీ రాజేశ్వరాయణ్ నేడు గోరఖ్‌పూర్‌లో ఒక ప్రకటనచేస్తూ సంయుక్త విధాయక్ దళ్ సమన్వయసమితి జనవరి 22వ తేదీ సమావేశంలో కొత్త నాయకుడుగా ఎన్నికైన ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ రామచంద్రదళేల్ ను నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలని గవర్నర్ శ్రీ గోపాల రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రశాసనసభ్యులలో కాంగ్రెసుకు మెజారిటీ లేదుగనుక ఆపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమనే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు సహించలేరనికూడా అయన అన్నారు.

మధ్యంతర ఎన్నికలకు విజ్ఞప్తి

ఉత్తరప్రదేశ్‌లో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకావాలంటే మధ్యంతర ఎన్నికలు జరిపించాలని బ్లాక్ కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు శ్రీ చిత్తబసు నేడు కోరారు.

రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం పడిపోవచ్చునన్న భయం వెలిబుస్తూ ఈ ప్రభుత్వంలో చేరిన వారిలో విశ్వాసం కొరవడడం, సంయుక్త విధాయక్ దళ్ కార్యక్రమానికి కట్టుబడి ఉండకపోవడం కారణంగానే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిన దని ఆయన అన్నారు.

ఈలోపాల దృష్ట్యా సంయుక్తవిధాయక్ దళ్ ప్రభుత్వం ఇతకంచేసుంచిగా పని చేయడం సాధ్యంకాదని తిరిగి ఎన్నికలు జరిపించడమే ఏకైకమార్గమని ఆయన అన్నారు.

ఏకాభిప్రాయ సాధనలో సమన్వయ సమితి వైఫల్యం

సంయుక్త విధాయక్ దళ్ సమన్వయ సమితి చేతకక్కడ రెండు గంటలకుపైగా ఇష్టాగోష్ఠిగా చర్చలు జరిపినా కొత్త నాయకుని ఎన్నిక విషయంలో ఏకాభిప్రాయం సాధించ లేకపోయినది.

సంయుక్త సోషలిస్టు,స్వతంత్రపార్టీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనలేదు. జాతీయ కార్యవర్గం అభీష్టాన్ననుసరించి సంయుక్తవిధాయక్ దళ్‌లోని అన్ని పదవులనుండి ఎస్. ఎస్. పి. ప్రతినిధులు వైదొలిగారు.

మిస్‌గోల్డ్‌స్పాట్‌గా ఫిజాబిల్ గ్రామి ఎన్నిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18

కమలా నెహ్రూ బాలికల పాలిటెక్నిక్‌లో శిక్షణ పొందుతున్న 18సంవత్సరాల విద్యార్థిని కుమారి ఫిజాబిల్ గ్రామి "మిస్ గోల్డ్‌స్పాట్ (హైదరాబాద్)గా నిన్న రాత్రి ఎంపిక అయినది.

ఆమె సోదరి బి.ఎ. ఫైనల్ విద్యార్థిని కుమారి అబ్బాబిల్ గ్రామి బి.ఏ. మొదటి సంవత్సరం విద్యార్థిని కుమారి లిడియాహసీలకు ద్వితీయ, తృతీయ స్థానాలు లభించాయి.

జాతీయ యువజన మండలి, గోల్డ్‌స్పాట్ ఉత్పత్తిదారులు సంయుక్తంగా నిర్వహించినపోటీలో30మందియువతులు పాల్గొన్నారు. విజేత, ద్వితీయ స్థానం పొందిన యువతి, మద్రాసులో జరుగనున్న "మిస్ గోల్డుస్పాట్ ఇండియా" పోటీలో పాల్గొంటారు. ఈ పోటీలో బొంబాయి, ఢిల్లీ. అహమదాబాద్, మద్రాస్ ప్రాంతీయ పోటీలో గెలుపొందినవారు పాల్గొంటారు.

"మిస్ గోల్డుస్పాట్ ఇండియా"గా ఎంపికైన యువతి ఫాన్సులో నిజాన్సిలో జరిగే ప్రపంచ సుందరి పోటీలో పాల్గొంటుంది.

స్థానిక పోటీలో మొదటి రెండు స్థానాలు గెలుచుకున్న యువతులు లిట్టి సెంట్ కర్నల్ జస్ బిల్ గ్రామి పుత్రికలు.

ఈ పోటీలోనిన్యాయాధీశులుగా శ్రీ జెమిని గణేశన్, శ్రీమతి రోడామి శ్రీ శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావు, శ్రీ ఎ. ఎస్. మాధుర్, శ్రీమతి శంభి వ్యవహరించారు.

గ్రామీణ యువజనులకై సమాజ వికాసశాఖ ప్రత్యేక పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 (యు. ఎస్. ఐ)

సమాచార, జాతీయసమాజ మంత్రిత్వశాఖ గ్రామీణ యువజనుల కోసం రూపొందించిన కార్యక్రమం గురించి చర్చించడానికి మంత్రి శ్రీ గురుపాద స్వామి మిగత శనివారం ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసారు.

గ్రామీణ యువజనుల సంక్షేమం కోరం ఉద్దేశించిన పథకాలకు ప్రాధాన్యత నివ్వాలని, ప్రభుత్వం శక్తివంతమైన యువజనోద్యమాన్ని నిర్మించడానికి వీలివిగా నిధులు కేటాయించాలని ఈ సమావేశం సూచించింది.

నిజామాబాదులో పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు, ఫిబ్రవరి 18

నిజామాబాదు తిలక్ ఉద్యాన సదనములో ఏర్పాటు చేయబడిన పారిశ్రామిక ప్రదర్శనమునకు 15వ తేదిన ఉదయం, హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు మరియు వ్యవసాయిక కమిషన్ సభ్యుడైన శ్రీ శంకర్ జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం జరిపారు. జిల్లా కలెక్టరు శ్రీ టి యల్ శంకర్ అధ్యక్షత వహించారు. శ్రీ దేవ్ రాజ్ ప్రసాద్; (అసిస్టెంట్ డైరెక్టర్ యిండస్ట్రీస్) ప్రదర్శన కార్యదర్శి సంక్షిప్త పరిపోర్టునుచదివిరి.

ప్రతి జిల్లాలోనూ యీలాటి ప్రదర్శనములు యేర్పాటు చేయుట మంచిదని దీనివల్ల కొత్తకొత్త వస్తువుల ప్రదర్శనము, ప్రచారము జరుగగలదని, ప్రదర్శనములవల్ల వచ్చు ఆదాయములతో విద్య మున్నగు ప్రజోపకరమైన పనులపై వ్యయము చేయగలమని శ్రీ శంకర్జీ అన్నారు.

ప్రదర్శనములో ప్రజలను ఆకర్షించుటకు సౌత్ సెంట్రల్ రైల్వేవారిచే ఒక చిన్న రైలును ప్రదర్శనప్రాంగణంలో తిరుగుటకు యేర్పాటు చేయబడినది. దేవాదాయశాఖవారుగూడా మందిరముల నమూనాలతోకూడిన స్టాల్‌ను నిర్మించారు. యిటీవల అఖిలభారత కాంగ్రెస్ మహాసభ సందర్భమున నిర్మించబడిన గోలకొండ గేటును యిక్కడకు తెచ్చి ప్రదర్శనకు ముఖ్య గేటుగా నిర్మించారు.

మార్చిన 6 న కేరళలో ప్రభుత్వ వ్యతిరేకదినం జరపాలని నిర్ణయం

యువజన కాంగ్రెస్ నాయకుని ప్రకటన

కాలికట్ ఫిబ్రవరి 18 (పి. టి. ఐ)

కేరళలో ఐక్యసంఘటన మంత్రివర్గం అధికారం స్వీకరించిన రోజైన మార్చి 6 తేదిని "ప్రజలకు ద్రోహం జరిగిన రోజు"గా పరిగణించి, ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరపాలని కేరళ యువజన కాంగ్రెస్ నిశ్చయించినది.

కేరళ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. కే. ఆంటోని నేడీ విషయాన్ని ప్రకటించారు.

ఆహార సమస్య పరిష్కరిస్తానని, నిరుద్యోగ సమస్య నివారిస్తామని ఐక్య సంఘటన ఎన్నెన్నో వాగ్దానాలుచేసి వాటిని ఆచరణలోకి తీసుకురావడంలో విఫలమైనదని శ్రీ ఆంటోని అన్నారు.

ఇటలీలో ప్రధాన సైనికాధికారుల తొలగింపు

రోమ్, ఫిబ్రవరి 18 (ఎ పి)

ఇటలీ మంత్రివర్గం నిన్న దేశసైనిక నాయకస్థానంలో ప్రధానమైన మార్పులు ప్రకటించినది.

ఇటలీ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ గెనిపి అలోజా. వైమానికదళం ప్రధానాధికారి జనరల్ ఆల్డో రెమాండినో. కేంద్ర పోలీసుదళం అధిపతి జనరల్ కార్లోవిగ్లెరి అనే ముగురిని పదవుల నుండితొలగిస్తూ నిన్న అర్ధరాత్రిదాటిన తర్వాత ముగిసిన మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు.

సాయుధదళాల ప్రధానాధికారి జనరల్ గెడో వెడో బాటోను సర్వసైన్యాధ్యక్షుడుగాను వైమానిక దళాధికారి జనరల్ ఫిలిపిని వైమానిక దళాధిపతిగాను నియమించారు.

జూన్‌లో స్వతంత్రపార్టీ జాతీయ మహాసభ

భువనేశ్వర్, ఫిబ్రవరి 18 (యుఎన్ఐ)

స్వతంత్ర పార్టీ జాతీయమహాసభలు జూన్ 7వతేదీనుండి రెండు రోజులపాటు భువనేశ్వర్‌లో జరుగుతాయని ఒరిస్సా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పాణిగ్రాహి తెలిపారు.

వాణిజ్య ప్రకటనలపట్ల రేడియో శ్రోతలలో హెచ్చు మంది సుముఖత

బొంబాయి. ఫిబ్రవరి 18

"వివిధ వస్తువుల గురించి ప్రజల పరిజ్ఞానం పెంపొందుతుంది గనుక" ఆలిండియా రేడియోలో వాణిజ్య ప్రకటన ప్రసారం వాంఛనీయమని రేడియో శ్రోతలలో అధిక సంఖ్యాకులు అభిప్రాయపడుతున్నారు.

పరిశోధన, మార్కెటింగ్ సర్వీసెస్ నిర్వహించిన సర్వేలో ఈవిషయం వెల్లడైనది.

బొంబాయిలోని రేడియో శ్రోతలలో 88 శాతం, పూనా, నాగపూర్ శ్రోతలలో 90 శాతం పై అభిప్రాయం వ్యక్తం చేశారు.

రేడియోలో వాణిజ్య ప్రకటన ప్రసారంపై ఈసర్వే జరిగింది.

ఉన్నతాదాయ వర్గాలలో కన్నా స్వల్పాదాయ వర్గాలలోనే రేడియో శ్రోతలు హెచ్చుసంఖ్యలో ఉన్నందున, వస్తువులద్వారా వాణిజ్య ప్రకటనల ప్రచారానికి కలిగేలోటు ఈరేడియో ప్రసారాలు భర్తీచేస్తాయి.

ఈ వాణిజ్యంప్రకటనల మధ్య విరామం ఉండాలనీ ఒకదానివెంట మరొకటి గుప్పించరాదని శ్రోతలలో 10 శాతం మంది సూచించారు.

వివిధభారతి ప్రసారాల శ్రోతల సంఖ్యలో రేడియో సిలోన్ శ్రోతల సంఖ్య మూడవవంతు మాత్రమేనని ఈ సర్వేలో తేలినది

వివిధభారతి శ్రోతలలో 90 శాతం మంది మధ్య స్వల్పఆదాయ వర్గాలకు చెందినవారు.

నాగపూర్ ప్రాంతంలో రేడియో పెట్టలో 88 శాతం సమయంలో చూసినా వివిధభారతి ప్రసారాలను వినడానికే శ్రోతలు వినియోగిస్తున్నారు.

జాన్సన్ పట్ల ప్రజాభిమానం తీవ్రంగా తగ్గుదల

న్యూయార్కు, ఫిబ్రవరి 18 (ఎ. పి.)

ఇటీవల వియత్నాంగ్ గెరిల్లాలు జరిపిన దాడులు ఫలితంగా, ప్రెసిడెంట్ జాన్సన్ గైకొంటున్న చర్యలను సమర్థిస్తున్నామని చెప్పేవారి సంఖ్య చాలా తగ్గిపోయినదని నిన్న గ్యాలప్ పోల్ ప్రకటించినది.

దక్షిణ వియత్నామ్‌లోని నగరాలపై దాడిజరిగిన తరువాత జరిపిన గాలప్ పోల్‌లో ప్రశ్నలకు సమాధానాలిచ్చిన వారిలో 41శాతం మంది మాత్రమే జాన్సన్‌ను బలపరిచారు. ఒకవారం ముందు జరిగిన గ్యాలప్ పోల్‌లో ఆయనకు మాటిక్కి 8మంది బలపరిచారు.

మూడు వారాలు వారాలలోనే జాన్సన్‌పట్ల అభిమానం ఇంతగా తగ్గిపోవడం ఎన్నడూ జరగలేదు. మూడు నెలల పాటు క్రమక్రమంగా ఆయన పట్ల పెరుగుతూ వచ్చిన అభిమానం అంతరించినది. అని గ్యాలప్ చెప్పారు.

ప్రపంచమార్కెట్‌లో మిరియాలకు ఇతోధిక ధరకోసం ప్రయత్నం

ఏర్పాట్లకై ఇండోనీషియాతో వచ్చేనెల చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

మిరియాల ఎగుమతులకు ప్రపంచ మార్కెట్‌లో ఇతోధికధర లభించే విధంగా చేయడానిక భారతదేశం, ఇండోనీషియాలు వచ్చేనెలలో ప్రయత్నాలు జరుపుతాయి. మిరియాల ఎగుమతి విషయాలకు సంబంధించిన భారత ప్రతినిధి వర్గం గతనెలలో ఇండోనీషియా సందర్శించిన సందర్భంలో ఈ విషయంపై ప్రధాన అంశాల గురించి ఇరు దేశాలు పరిశీలన జరిపాయి.

మిరియాలను ఎగుమతి చేస్తడంలో ఈ రెండు దేశాల మధ్య పోటీనివారణకు గైకొనవలసిన చర్యలపై వచ్చే సమావేశంలో చర్చలు జరుపుతారు.

అంతర్జాతీయ భూగోళ శాస్త్రవేత్తల మహాసభ

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

అంతర్జాతీయ భూగోళ శాస్త్రవేత్తల 21వ మహాసభ అంతర్జాతీయ భూగోళ శాస్త్రవేత్తల సంఘం 12వ సర్వసభ్య సమావేశం, డిసెంబర్ 1నుండి 8వ తేదీవరకు ఢిల్లీలోజరుగనున్నాయి.

ఈ సంస్థలు 1871లో ఏర్పాటయిన పిమ్మట ఈ మహాసభలు ఆసియా దేశాలలో జరగడము ఇదే ప్రథమం.

మధ్యప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం నేడే ప్రారంభం

భోపాల్, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ)

50 రోజులపాటు జరిగే మధ్యప్రదేశ్ విధానసభ సమావేశాలు రేపు ఇక్కడ ప్రారంభమౌతాయి.

గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి ప్రసంగంపై నాలుగు రోజులపాటు చర్చ జరుగుతుంది.

తదుపరి బడ్జెట్ సమర్పణపై చర్చ జరుపుతారు మార్చి 4నుండిబడ్జెట్‌పై మూడు రోజులపాటు చర్చ జరుగుతుంది.

అధికారపక్షమైన సంయుక్త విధాయక్ దళ్‌లో కొంతకాలంక్రితంతలెత్తిన విభేదాలను పరిష్కరించుకొని సమైక్యతను తిరిగి నెలకొల్పుకోనున్నారు.

పార్టీలలోకి అధిక స్థానాలు కాంగ్రెస్ కే ఉన్నా అంతకలహాల వల్ల నిస్సహాయస్థితిలో ఉన్నది. కాంగ్రెస్‌కు చెందిన హరిజన సభ్యులకు పదవుల ఆశజూపి పార్టీ ఫిరాయించేలా చేయడానికి అధికార పక్షం యత్నిస్తున్నది.

అమరభారతి పరీక్షా సమితి తెలుగుశాఖ ఎన్నికలు

సికిందరాబాదు, ఫిబ్రవరి 18

కంచిశంకరకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య ఆశీస్సులతో ఇక్కడ ఏర్పాటైన అమరభారతి పరీక్షాసమితి తెలుగుశాఖకు జరిగిన ఎన్నికలలో ఈ కింది వారు సంస్థ కార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ యస్. నరసింహ అయ్యంగార్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు జాలూరు విశ్వేశ్వరరావు, గోలి ఈశ్వరయ్య, వి. నరసింహ అయ్యర్ కార్యదర్శి శ్రీ కేరళ సుబ్రహ్మణ్య శాస్త్రి, సహాయకార్యదర్శులు శ్రీయుతులు పతంగి వేంకటేశ్వరశర్మ, కె. ఆర్. సుబ్రహ్మణ్యం, ఎ. రామబాబాదేవ్ కోశాధికారి శ్రీ ఐచ్చులి గయ్య. 15 మంది కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అమరభారతి పరీక్షాసమితి తెలుగుశాఖ ఎన్నికల సందర్భంలో నేడు ఇక్కడ ముప్పాళాలో సంస్కృత కళాశాలలో జరిగిన సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖాధిపతి డాక్టర్ అర్కేంద్రశర్మ అధ్యక్షత వహించారు.

శాంతియుత పరిణామ వాదానికే మితవాదపార్టీ తీర్మానంలో ప్రాధాన్యం

నాయకత్వ విధానాలకు పూర్తిగా అనుయాయుల మద్దతు

పాట్నా, ఫిబ్రవరి 18 (యుఎన్ఐ)

ప్రజాస్వామ్యవాదులు ద్వారా శాంతియుత పరిణామం ప్రాధాన్యమనే మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం విశ్వాసాన్ని పార్టీ మహాసభకు హాజరైన 800 మంది ప్రతినిధులు ఆమోదించారన్న విషయం పార్టీ అధ్యక్షుడుగా శ్రీ డాంగే ప్రధాన కార్యదర్శిగా శ్రీ దత్ రాజేశ్వరరావు ఎన్నిక కావడంతో స్పష్టపడింది. అనుయాయులంతా తమపట్ల విధేయులుగా ఉన్నారన్న నమ్మకంతో పార్టీ అగ్రనాయకులు తమ స్వస్థలాలకు తిరిగి వెళారు.

కమ్యూనిస్టువ్యతిరేకులకు ప్రజలలో గౌరవం నశించిందనీ, కొన్ని సందర్భాలలో కేరళ, ఆంధ్ర, బెంగాల్ రాష్ట్రాలకే పార్టీ పరుగుబడి పరిమితం కాగా నేడు పార్టీ "ప్రధానమైన జాతీయ రాజకీయశక్తిగా ఆవిర్భవించిందని" నాయకులు తమ అనుయాయులకు వివరించారు.

రాజకీయ తీర్మానాన్ని పార్టీ మహాసభ సర్వసమ్మతంగా ఆమోదించింది. దాని పరిశీలకుల సమైక్యతను పాటించాలని తీర్మానం పేర్కొన్నది. డి.ఎమ్.కె మరియు ప్రజాస్వామిక కూటమిపట్ల తీర్మానం గుర్తించింది.

బొంబాయిలో జరిగిన పార్టీ మహాసభ జరిగిన తదుపరి కాలంలో దేశంలో తీవ్రంగా పరిణమించిన ఆర్థిక సంక్షోభాన్ని సమీక్షిస్తూ "అంగో అమెరికన్ సామ్రాజ్యవాదపు ఆర్థిక ఒత్తిడికి కాంగ్రెస్ తలొగ్గినదని తీర్మానం విమర్శించింది.

తీర్మానంలో ఇంకాయిలా పేర్కొన్నది -

ఈ ఆర్థిక సంక్షోభంవల్ల గత ఎన్నికలలో ప్రజలలో పెలుబికిన కాంగ్రెస్ వ్యతిరేకతవల్ల దేశంపై కాంగ్రెసు గుత్త అధికారానికి గండిపడినది.

వామపక్షశక్తుల ప్రభావం పెరగడానికి వ్యతిరేకంగా అభివృద్ధి నిరోధక శక్తులు పారిశ్రమిస్తున్న ఎదురుదాడి పారంభించాయి. జనసంఘం, స్వతంత్రపార్టీ దానికి తోడ్పడినాయి.

గత ఎన్నికలలో తెలుగేగిన కాంగ్రెస్ వ్యతిరేక వాతావరణంవల్ల వామపక్ష పార్టీలకన్నా జనసంఘం, స్వతంత్ర పార్టీలు అధికంగా ప్రయోజనం పొందినాయి. సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గాలమనుకూలా ఈ రెండుపార్టీలే ధ్వంసం చేశాయి.

అందుచేత ఆరుమాసాలనే కార్యక్రమం ప్రతిపాదికపై జాతీయ ప్రజాస్వామిక పక్షమను నిర్మించాలని పార్టీ నిర్ణయించింది.

ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాష్ట్రాలపై కేంద్రం అధికారాల తగ్గించుటకు పోరాటం, గవర్నర్ పదవుల రద్దుకు, వేతనాలపెంపు. ఉద్యోగాలు, జీవన ప్రమాణాల పరిరక్షణలకు, ధరల నియంత్రణకు భూసంస్కరణలకు కార్యక్రమాలు, ఆవరల్ ఇన్సూరెన్స్ కంపెనీల, విదేశ బాణిజ్యాలు, చమురు కంపెనీల జాతీయానికి విదేశీ రుణాల చెల్లింపుపై జాతీయస్థాయిలో పోరాటాలు పోరాడాలని పార్టీ నిర్ణయించింది.

రాష్ట్రాలకు ఆర్థిక, ప్రణాళిక వ్యవహారాలలో ఇతోధికాధికారాలు ఉండాలని, కేంద్రదళారీతనాలు పోవాలనే నినాదాన్ని రద్దుచేయాలనీ పార్టీ కోరుతున్నది.

కాంతి, అలిన విధానం. రాష్ట్రాలతో సహకారం విదేశాలతో సమానత్వం పాటించాలని తీర్మానం సూచించింది.

తూర్పు జర్మనీని గుర్తించాలనీ చైనాతో వివాదం శాంతియుతంగా పరిష్కరించుకొని నిర్బంధపడకుండా కాపాడుకోవాలని, అరిబ్ ప్రజలతో సంఘీభావం ప్రకటించాలని, దక్షిణాసియా ప్రజల పోరాటాన్ని బలపరిచాలనీ పార్టీ సూచించింది.

ప్రజాశక్తి పాయువు ఒత్తిడి అనివార్యంగా

నేటి నుండి ఢిల్లీలో టీచర్ నిరవధిక సమ్మె

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18, (పి.టి.ఐ)

కొత్తగా కేటాయించిన ఉపాధ్యాయులను అమలు జరపాలని ఉద్యోగసంఘనేతలు పెద్దగు పరచాలనీ, కొరుకూ ప్రాథమికోపాధ్యాయులు నేడు ఇక్కడ ఎర్ర జరిపారు.

తమ కొత్త డిమాండ్లగురించి ప్రభుత్వంపై వత్తిడి తీసుకొనిరావడానికి ప్రాథమికోపాధ్యాయులు రేపటినుండి నిరవధిక సమ్మె చేస్తారు.

నేడు ఇక్కడ జరిగిన ఉపాధ్యాయుల సభ టీచర్ల పట్ల ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఢిల్లీ అడ్మినిస్ట్రేషన్ అవలంబించిన అనుచిత పోకడలను ఖండిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సమ్మెలో పాల్గొనే ఉపాధ్యాయుల స్థానంలో కొత్తవారిని నియమించవద్దని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు విజ్ఞప్తిచేస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించింది.

వనిత గైర్హాజరైన ఉపాధ్యాయుల స్థానాలకు కొత్తవారిని నియమించడానికి పర్యాయులుజరిగినట్లు పేర్కొంటూ ఢిల్లీ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఒక పత్రికటనచేశారు. అయా ప్రాంతాలలో పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు.

నిపుణుల సమావేశానికై పాకిస్తాన్ సూచనకు మన ప్రభుత్వఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18, (పి.టి.ఐ)

పాకిస్తాన్ పంపించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చు కొనడానికిగాను ఉభయదేశాల సాంకేతిక నిపుణుల సమావేశం జరగాలని పాకిస్తాన్ ప్రభుత్వం కలిసిన సూచనను భారత ప్రభుత్వంఆమోదించినది.

ఫిబ్రవరి ఆరువారంలో పాకిస్తాని సాంకేతిక నిపుణుల బృందం ఇక్కడికి వస్తే హర్షించగలమని భారత ప్రభుత్వం ఒక లేఖలో పాకిస్తాన్‌కు తెలియచేసినది.

సరాసరి పాకిస్తాను పాకిస్తాని నిపుణులు చూడవచ్చునని, పాకిస్తానీయులు దేశ నిర్వహణ కార్యక్రమాన్ని పంచిపెట్టి తగు సలహాలు చేయగలమనిఈ లేఖలో తెలియజేశారు.

—(*)—

నాగడోగ్రా వెళ్ళవలసిన విమానం ఇంజిన్‌లోపం వల్ల తిరిగి రాక

కలకత్తా, ఫిబ్రవరి 18 (యు.ఎన్.ఐ.)

సిక్కిమ్‌లాల పయనిస్తున్న ఇండియన్ ఎయిర్ లైన్స్ విమాన మొకటి బాగ్‌డోగ్రాకు వెడుతుండగా ఇంజను సరిగా పనిచేయనందున ఇక్కడికి తిరిగి వచ్చినది.

45 నిమిషాలసేపు పయనించిన అనంతరం విమానం ఇంజనులో లోపం కనిపించినది.

గాంగ్‌టాక్ వెళ్ళవలసిన పని ఉండి సిక్కిమ్‌లాల బాగ్‌డోగ్రా వెళ్ళడానికి ఇక్కడి నుండి వ్యవేలాడానికి వెళ్లాలనుకొన్నారు.

ప్రెసిడెన్సీ కమిషనర్ శ్రీ ఆర్. కె. పట్టీకూడా ఇదే విమానంలో పయనించారు.

సైగాన్‌లో కమ్యూనిస్టు వ్యతిరేక సంఘటన అవతరణ

విభేదాలు విస్మరించాలని రాజకీయ నాయకుల నిర్ణయం

సైగాన్, ఫిబ్రవరి 18 (ఎ. పి.)

ఏది ఏమైనా సరే మూర్ఖత్వానికి ప్రభుత్వాన్ని కూలదోసేవరకు విశ్రమించబోమని లోగడ ప్రకటించిన దక్షిణ వియత్నామ్ రాజకీయ నాయకులు పెక్కుమంది ఇప్పుడు వియత్నాంగ్ గెరిల్లాలు రెండవసారివిజృంభించడంతో తమ విభేదాలను విస్మరించి కమ్యూనిస్టు వ్యతిరేక సంఘటన పేరిట ఒక సంస్థను స్థాపించి వియత్నాంగ్ గెరిల్లాల ప్రమాదంనుండి దేశాన్ని రక్షించుకొనడానికి ఆయత్తమవుతున్నారు.

పరంగల్‌లో ఇ.ఎస్.ఐ. ఆస్పత్రి ప్రారంభోత్సవం

వరంగల్, ఫిబ్రవరి 18 (పిటిఐ)

వరంగల్ పారిశ్రామిక ప్రాంతంలో మాతవంగా నిర్మించిన కార్మిక బీమా ఆస్పత్రి రాష్ట్రవైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ భూషణరావు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఆస్పత్రిలో 50 పడకలు కలవు ఎక్స్‌రే యంత్రం, ఆపరేషన్ థియేటర్ ప్రసూతి విభాగంతో సహా అన్ని సౌకర్యాలు కలవు.

విద్యార్థులకై సైన్సు క్లబ్ నెలకొల్పాలని డి.యస్. రెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18

వైజ్ఞానిక విషయాలపట్ల విద్యార్థులకు అభిరుచి అసక్తి పెంపొందించడానికై శాస్త్ర ప్రతిభదిశపై సైన్స్ క్లబ్‌ను నెలకొల్పాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. యస్. రెడ్డి సూచించారు.

రాష్ట్రంలోని పాఠశాలల విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనం ముగిసిన పిమ్మట వేదికలో ప్రసంగిస్తూ డాక్టర్ డి. యస్. రెడ్డి, రెడ్డి పై విధంగా సూచించారు.

రాష్ట్రంలోని వివిధపాఠశాలలనుండి తీసుకొనివచ్చిన వైజ్ఞానిక విలక్షణమైన పరికరాలు వస్తువులు ఇక్కడ ప్రదర్శించారు.

నగరంలో పబ్లిక్ గార్డన్‌లో, పాలుగు రోజులుగా జరుగుతున్న ఈ వైజ్ఞానిక ప్రదర్శనాన్ని దాదాపు ఒక వేల మంది విద్యార్థులు సందర్శించారు.

డాక్టర్ యం. పి. పంత్ నేటి సమావేశంలో ప్రసంగిస్తూ వైజ్ఞానిక విషయాలలో విద్యార్థులు తమ అసక్తిని పెంపొందించుకోవడానికై కనీసం వెయిరూపాయలయినా కేటాయించాలని మంత్రి చారు.

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బుల్లయ్య, శ్రీ కె యస్. అయ్యంగార్ ప్రభృతులు ప్రసంగించారు.

యు. పి. లో తిరిగి కాంగ్రెస్ పాలన?

లక్నో, ఫిబ్రవరి 18 (యుఎన్ఐ)

ఉత్తర ప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయగలమన్న విశ్వాసం నేటి రాత్రి కాంగ్రెస్ వర్గాలలో కనిపించినది.

సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలనే కాంగ్రెస్ కోరుకున్నదని కాబట్టి తొందరపడదలచుకోలేదని రేపటి సంయుక్త విధాయక్ దళ్ సమావేశం మాతనవాయకున ఎన్నిక ప్రయత్నంలో విఫలమైన తరువాతనే కాంగ్రెస్‌లో చేరిపోతామని ఒక పార్టీ ప్రతినిధి చెప్పారు.

ఎస్.వి.డి. మాతనవాయకుని ఎన్నుకోకపోతే పదిమంది ఇతరులకు తమ ఓటు వేయడానికి పలువురు కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్‌లో చేరుతారని అనుకుంటున్నారు.

ఎండ్రిన్ సేవించి గత ఏడాది రాష్ట్రంలో 92 మంది మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ఏ. యస్. యస్)

రాష్ట్రంలో గత సంవత్సరం విషపానంద్వారా ఆత్మహత్య చేసుకున్న 278 మందిలో అధిక సంఖ్యాకులు క్రిమిసంహారక ఔషధం "ఎండ్రిన్" తిని మరణించారు.

అతిగా మద్యంసేవించి 92 మంది మరణించారు. క్రిమిసంహారక ఔషధాలతో మరొక ఔషధం పాలాథియన్ సేవించి 8 మంది మరణించారు.

కమ్మరి కొలిమిల ప్రేలుడు ఫలితంగా ఇద్దరి మృతి

జాంజాని ఫిబ్రవరి 18 యు ఎన్ ఐ)

మొగసరాయ్ సమీప లోని విలిలిగర్ గ్రామంలో ఒకకమ్మరిశాలలో ప్రేలుడు సంభవించిన ఫలితంగా ఇద్దరు వ్యక్తులే మరిణించారు ఒక బాలుడు తీవ్రంగా గాయపడినాడు

ఒక ఇనుపగొట్టానికి బిగించివున్న మూతతొలగించడానికై ఈగొట్టాన్ని కొలిమిలో పెట్టగా ఈప్రేలుడు సంభవించినట్టు తెలిసినది

అలియావర్ జంగ్ వాషింగన్‌కు పయనం

బొంబాయి ఫిబ్రవరి 18(యు ఎన్.ఐ.)

అమెరికాలో భారత రాయబారిగా నియమితులైన అలియావర్ జంగ్ నేడు తమయ్ లండన్ మీదుగా వాషింగ్టన్ బయలుదేరి వెళ్ళారు.

"కమ్యూనిజంకంటే భౌతికవాదమే ప్రమాదకరం"

బొంబాయి, ఫిబ్రవరి 18 (యుఎన్ఐ)

భౌతిక వాదం కమ్యూనిజంకంటే కూడా ప్రమాదకరమైనదనీ ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ పేర్కొన్నారు.

ఈనాడు ప్రపంచ మెదుర్కొంటున్న పెద్ద ప్రమాదం భౌతిక వాదమేనని భౌతిక దృష్టి ప్రాపంచదమే కమ్యూనిజానికి కారణమని ఆయన అన్నారు.

భౌతిక వాదానికి ఆధ్యాత్మిక వాదం పాతిపోకుండా ఉండే అది సమాజ సంక్షేమం అనడానికి ఆస్కారం కాగలదని కూడా ఆయన అన్నారు.

జాన్సన్ ప్రకటన

(ప్రత్యేక తరువాయి)

రాయిటర్ విశేష. ప్రాప్తిస్తారు.

ప్రెసిడెంట్ జాన్సన్‌కూడా ఇదే మించు ఇదే అభిప్రాయంతో ఏకీభవించి ఆయన వియత్నామ్‌నుంచి "కాపాడి లేదనే" అనే విధానాన్ని కొనసాగించడం ఎప్పి. విశేష తెలియజెప్పినట్లు.

ప్రెసిడెంట్ జాన్సన్ వియత్నామ్‌కు వెడుతున్న అమెరికన్ సైనికులకు వీడ్కోలుఇచ్చి ఈ నెలలో తిరుగు ప్రయాణం చేశారు.

పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ప్రెసిడెంట్ జాన్సన్ పై అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

వియత్నామ్‌లోని అమెరికా సైనికులసంఖ్యను అవసరమైతే అనుసరించి పెంచడానికి వెనుకాడనని జాన్సన్ అన్నారు. వియత్నామ్‌లోని అమెరికాదళాల సేవాని ఆవరల్ వెస్ట్‌మోర్‌లాండ్ క్రిందటి నెలలో అప్పటికున్న 525 వేలమంది సైనికులను లెక్కలోకి తీసుకొని 525 వేలమంది సైనికులనని మాచేరడం జరిగిందని ఇకే వియత్నామ్ ఉగాది అన తరం కమ్యూనిస్టుపై విజయాలకు 25 వేలు హెచ్చినదని కమ్యూనిస్టులు ఆదనపుబలాలను సంపాదించడం అవసరమైనదని ప్రెసిడెంట్ జాన్సన్ వివరించారు.

ఉత్తర వియత్నామ్ కారియెత్తున పోరాటం పాటించవచ్చునని కాగు శాంతిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు తెలియజేశారు.

"వియత్నామ్ సమస్యకాదని సంబంధమునకు ప్రధాన సహకారంగా కాగు శాంతిచేసిన విజ్ఞప్తిని ప్రజలుపాటించడం కుదుట గౌరవప్రదమైనదిగా" వియత్నామ్ నేటి దాడులను విరమించినదని ఆవరల్ వెస్ట్‌మోర్‌లాండ్ కార్యాలయం ప్రకటించినది

నేటి పోరాటాలలో ఆయుధాలు అమెరికను మరణించారు 90మంది గాయపడ్డారు. ఆరు అమెరికన్ విమానాలు ధ్వంసమైనవి

పాన్ మియాట్ అనే నగరంపై కమ్యూనిస్టులు రెండు దిక్కులనుండి దాడి జరిపి నగరంలో ఐదవవంతు ఆక్రమించుకొన్నారు.

ఆవరల్ వెస్ట్‌మోర్‌లాండ్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి వల్ల పెద్దగా నష్టం సంభవించలేదని అమెరికన్ మిలిటరివర్గాలవారు ప్రకటించారు.

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్
(భారత ప్రభుత్వ నిర్వహణ)
సెంట్రల్ వేర్ హౌస్,
బోధన్, (ఎ.పి)
తేది. 15.2.68

టెండర్ నోటీస్

సెంట్రల్ వేర్ హౌస్ బోధన్ గోదాములో ఎఫ్. సి. ఐ. తేక ఇతర సంస్థల మొక్క ఆహార కార్యాలయ ఎగుమతులు దిగుమతులు రవాణాకూలీల సేవ్వాట్లు పనికై కంట్రాక్టు కావలెను. వదరు పనికై టెండరుదారులు ఇతర వివరములు 10-00 రూపాయలు పని నగదు చెల్లించి మూడరోజులలోపు సెంట్రల్ వేర్ హౌస్ బోధన్ గారి మండి పొందవచ్చును. పారములు అమ్మకము 4-3-68 సాయంత్రము లోపున ముగియును. టెండర్లు 18-3-68 సాయంత్రము లోపున చేర వలయును. టెండర్లు 19-3-68 సా. 4-00లకు పనిరు గోదాములో తెరువబడును,

బోధన్
15-2-68

మూవరింటెండెంటు

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్
(భారత ప్రభుత్వ నిర్వహణ)
మూవరింటెండెంట్ కార్యాలయం
సెంట్రల్ వేర్ హౌస్, మెదక్ - (ఆ.ప్ర)

టెండర్ నోటీస్

సెంట్రల్ వేర్ హౌస్ మెదక్ (ఆ.ప్ర) లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సాకులు లేదా ఇతరవస్తువుల పని నిర్వహణకు కంట్రాక్టు సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ భారతప్రభుత్వ నిర్వహణవారు పిలుచు టెండర్లు కోరుచున్నారు. టెండర్ ఫారాలు నగదు రు: 10/- చెల్లించి మరియు ఇతర వివరాలుమూవరింటెండెంట్, సెంట్రల్ వేర్ హౌస్, మెదక్ (ఆ.ప్ర) మండి పొందవచ్చును టెండర్ ఫారాల అమ్మకం 5-3-68 సాయంత్రం 5.00మండి ఆపివేస్తారు పిల్లు టెండర్లు తీసుకొనే ఆఖరు తేది 8.3.1968 (సాయంత్రం 5-00 గం. టెండరు 7.3.68 సాయంత్రం 4.00 గంటలకు తెరుస్తారు.

పి మోహన్ చంద్రన్ నాయర్
మెనేజింగ్ అసిస్టెంట్ ఇన్‌ఛార్జి
సెంట్రల్ వేర్ హౌస్, మెదక్ (ఆ.ప్ర)

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాతనే జాతీ కట్టిలాంగణమువల్ల పై శాస్త్రీపురమంబరములైన గుప్తకోగములు వచ్చినయెడల 45 సంవత్సరములు అనుభవమును. పరిశోధనమును పొందిన జాతీ కౌన్సిల్ (GOVT. REGD.) గారి వల్ల పరిచిత శాస్త్ర యావనమును పుష్టిని పొందగలరు మీకిట్టి సంతోషము అవసరము లేదు ఔషధములతోపాటు విద్యుత్ యంత్రములతోగూడా చికిత్స అందుపడును. చికిత్స విధయనులు రహస్యముగా నుంచబడును సంప్రదించు వేళలు ఉదయం గం 9 నుండి రాత్రి 9.

కుల్దీప్ మెడికల్ హాల్
మొక్కజొన్నహాహి రోడ్,
మోక్కజొన్నహాహి మార్కెట్ వద్ద,
సికింద్రాబాద్ ఫోన్: 52287

తంజావూరు, మదురై జిల్లాలలో అతివాద కమ్యూనిస్టుల అల్లర్లు

మద్రాసు కార్మికమంత్రి మాధవన్ ఖండన; అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆదేశాలు

మద్రాసు, ఫిబ్రవరి 18 (యుఎన్ఐ)

మద్రాసు రాష్ట్రంలో అధికారంలో నున్న ద్రావిడ మున్నేట్ర కళగం లో గత జనవరి ఎన్నికలలో పాల్గొనలేని అతివాద కమ్యూనిస్టుపార్టీ ఇప్పటికీ మద్రాసు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతూనే ఉన్నది.

పళ్ళిపట్టు తంజావూరు జిల్లాలో అతివాద కమ్యూనిస్టుల నాయకత్వంలోని కిసాన్‌ల అల్లర్ల గురించి వస్తున్న వార్తలనుబట్టి తంజావూరు మదురైలలో అతివాద కమ్యూనిస్టులు శిక్షణ ఇచ్చిన కిసాన్‌లు భూస్వామ్య వ్యవస్థను రేకెత్తించడం ద్వారా మార్క్సిస్టు పాఠాలను చాలా ముందుగానే అనుసరించే ప్రారంభించారేమోనన్న అనుమానాలు కలుగుతున్నాయి.

తంజావూరుజిల్లా కాగవట్టణం తాలూకాలోని పిళ్ళిల్ గ్రామంలోగల దేవాలయం భూముల పంటలను తమ పార్టీ సభ్యులుతప్ప మరొకరు కోయరాదని 600మంది అతివాద కమ్యూనిస్టులు ఫిబ్రవరి 16వ తేదీన తీవ్రంగా ఆజ్ఞలు పంపించినట్లు తంజావూరు నుండి వచ్చిన వార్త తెలుపుతున్నది. మరణాయుధాలు ధరించి పొరుగు గ్రామాల నుండి వచ్చిన ఇతర అతివాద కమ్యూనిస్టువ్యవసాయ కూలీల సహాయంతో వారు బలవంతంగా పరిపంట కోతకోసినట్లు కూడా ఈవార్త తెలుపుతున్నది.

పోలీసులు కోళ్ళం కలిగించుటకోసం వచ్చింది వారు పేదగురుడు అతివాద కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేశారు. పరికోతలు ముగిసేవరకూ ఒక పారం రోజులపాటు వారిని జైలుకు పంపించారు.

కాగవట్టణం తాలూకాలోని సమీప నాయపురంలో మరొక దేవాలయ భూమి లో ఇతర కూలీలను కోతలకు పిలువరాదని అతివాద కమ్యూనిస్టు కూలీలు పట్టుబట్టారు. ఈపార్టీకి చెందిన వారుకుటుంబాన్ని 150 మంది కిసాన్‌లను నిర్బంధంలోనికి తీసుకొన్నారు.

"రైతాంగం భవిష్యత్తును రక్షించడానికి తనపార్టీ మదురై తంజావూరులలో 30వేల మంది కిసాన్ వలంటీర్లకు శిక్షణనిస్తుండడం జరిపారే ప్రారంభించినదని అతివాద కమ్యూనిస్టునాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ ఈనెల రంతంలో వేలూరులో ప్రకటించారు.

కాగవట్టణం తాలూకాలోని గ్రామాలలో గత పాలుగురోజులనుండి కమ్యూనిస్టు వ్యవసాయ కూలీలు ఆశమంగా పనులు కొనసాగిస్తున్నట్టు వార్తలు వచ్చాయి.

మార్క్సిస్టుల ప్రచారపు ఎత్తుగడలను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ ఎస్. మాధవన్ ఖండించారు

కాంతి కలతనలను శాంతిపరచాలన్న దృష్టి నిర్ణయంతో డి.ఎమ్. కె. ప్రభుత్వం పనిచేయడం అతివాద కమ్యూనిస్టులకు ఆగ్రహ కారణమైనదని శ్రీ మాధవన్ అన్నారు.

తిరుచ్చి జిల్లాలోని పుదుక్కోటలో అతివాద కమ్యూనిస్టులు సుప్రీంకోర్టు ఉత్తర్వును ధిక్కరించి పంట కోసుకున్నట్లు బలవంతంగా భూములలో ప్రవేశించారని ఆయన చెప్పారు.

ఒక దళాన్నికి పైగా పని చేస్తూ వచ్చిన ఒక సంస్థ అతివాద కమ్యూనిస్టుల సమ్మె ఫలితంగా ఈ వ్యాపారం భారంలో మూతపడినదని దీనిలో వారు 186 రోజులు పనిచేసి హింసాచర్యలకు పాల్పడి ఫ్యాక్టరీని అరికారులు కార్మిక సమస్యలంచారని శ్రీ మాధవన్ చెప్పారు.

ఉత్తర మద్రాసులో వేయిమందికి పైగా కార్మికులు ఉన్న ఒక ఫ్యాక్టరీ అతివాద కమ్యూనిస్టులనాయకత్వంలోని కార్మికులు హింసాచర్యలకు పాల్పడడంవల్ల 76 రోజుల వరకూ లాకౌట్ ప్రకటించి గత వారాంతంలోనే తిరిగి పని ప్రారంభించారని ఆయనచెప్పారు.

ఆవరల్ ఎన్నికలలో డి.ఎమ్.కె లో రాత్రుమ ఆధారంగా చేసుకొని అతివాద కమ్యూనిస్టులు హింసాచర్యలకు దిగుతున్నారని ఆయన అన్నారు.

అతివాద కమ్యూనిస్టులతో అగ్రశ్రేణులు చేయకోవాలని డి ఎమ్ కె అనుకోవడం వేనని ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఇటీవల ప్రకటించారు.

సమాలోచనలు సత్కార్యాల ద్వారా ఆధ్యాత్మికోన్నతి

యోగవిద్యపై చర్చాగోష్ఠిని ప్రారంభిస్తూ మొరార్జీ ఉద్బోధ

బొంబాయి ఫిబ్రవరి 18 యు ఎన్ ఐ

ధర్మాన్ని అనుసరిస్తూ పనులాచరణలు సత్కర్మలద్వారా ఆధ్యాత్మికోన్నతిని సాధించడానికి కృషి చేయాలని ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి పేర్కొన్నారు యోగవిద్య పై అంతర్జాతీయ చర్చాగోష్ఠిని ప్రారంభిస్తూ అన్నారు.

గోష్ఠి జరుగుతూండగా పాటు పాగుతుంది పాస్కాల్ సంస్థానంద నిర్వహణ ఈ చర్చాగోష్ఠి పేర్కొనుటకుపారు.

ఒక సనిషి మరొక సనిషిని పీడించడానికి సమాజంలో ఆస్కారం లేకుండా చేయడం యోగంద్వారా సాధ్యమేనని, యోగాభ్యాసంవల్ల ఆత్మానందం, శాంతి లభిస్తాయని ఆయన అన్నారు.

"కర్మవై పుణ్యమే యోగం ఈ పైపుణ్యం పాటించాలంటే ధ్యాన భక్తి కర్మలపరిత్రిత మార్గాలు అన్నాయి భారతదేశం ప్రపంచానికి ప్రసాదించిన అమూల్యమైన ఆధ్యాత్మికయోగం అని శ్రీ మొరార్జీ అన్నారు.

రిటైరైన కాలేజీ అధ్యాపకులకు ఉద్యోగాలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18 యు ఎన్ ఐ)

రిటైరైన 26 మంది అధ్యాపకులకు వివిధ కాలేజీలు విశ్వ విద్యాలయ లో పని చేయడానికై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఎంపిక చేసింది. వారికి నేటా 6 వేల గౌరవ వేతనం 1000 రూపాయలు అదనపు భత్యం ఇస్తారు

—(*)—

పాకిస్తాన్‌లో రష్యను త్రవ్విన మరొకబావి నుండి నూనెలభ్యం

రావల్పిండి ఫిబ్రవరి 18 ఎ.పి

రావల్పిండికి 75 మైళ్ళ దూరంలోని టట్ అనేచోట పోయిలు నిపుణులు మరొక నూనె బావిని త్రవ్వడంలో కృతకృత్యులైనారు.

ఈ బావి రోజుకు 4600 బిటర్లు టట్ ప్రదేశంలోని పరగణపద రవ్వన్లు మరొక బావిని త్రవ్వారు.

రేపు ఆస్పత్రి నుండి అన్నాదురై విడుదల

మద్రాసు ఫిబ్రవరి 18

గత వారం దీర్ఘకాల అస్వస్థతలో ఆస్పత్రిలో చేరిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైని ఈనెల 24వ తేదీన డిస్చార్జి చేస్తారు. ఆరోగ్య పరిస్థితులు విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు డాక్టర్లు సలహా ఇచ్చారు.

కట్టూ భౌతికదేహానికి అంత్యక్రియలు

అలహాబాద్ ఫిబ్రవరి 18 (పి. టి. ఐ)

నిన్న రాత్రి ఇక్కడ మరణించిన డాక్టర్ కైలాస్‌నాథ్ కట్టూ భౌతిక దేహానికి నేటి మధ్యాహ్నం దహన క్రియలు జరిగాయి

డాక్టర్ కట్టూ పెద్దకుమారుడైన వ్యాయమ్ కట్టూ ఎస్. ఎస్. కట్టూ తండ్రి అంత్యక్రియలు చేశారు

డాక్టర్ కట్టూ భౌతిక దేహాన్ని ఈ రోజుపూర్వ న్యాయవాది నాటకకు తీసుకు వెళ్ళారు.

రాజ్యాంగం ప్రతి దహనానికై మద్రాసు విద్యార్థుల నిర్ణయం

కొయంబత్తూర్, ఫిబ్రవరి 18 పి టి ఐ.

రాజ్యాంగం ప్రతిలోని 17వ భాగాన్ని రేపు ఇక్కడ పార్టీలో బహిరంగంగా దగ్ధం చేయాలని హిందీ వ్యతిరేక విద్యార్థి సంఘాలు నేడు నిర్ణయించినది.

సేలమ్ నీలగిరి, కోయంబత్తూరు పట్టణాలలోని కళాశాలల విద్యార్థి సంఘాల ప్రతినిధుల సమావేశంలో నేడు పై విధంగా నిర్ణయించారు.

భాషాసమస్యపై మద్రాసు శాసన సభ ఆమోదించిన తీర్మానంపై కేంద్రం తన వైఖరి నిమిత్తం ఇతరులకు స్పష్టం చేయకపోవడ కోసమేనని తీర్మానంలో విమర్శించారు

"ప్రత్యేక తమిళనాడు పాలనకై పాటించే ఉద్యమంలో తొలిదశగా రేపు ఇక్కడ చేద బహిరంగంగా రాజ్యాంగం ప్రతిలోని 17వ భాగాన్ని దగ్ధం చేయాలి" అని ఈ తీర్మానంలో తమ నిర్ణయాన్ని ప్రకటించారు.

ఈ ఉద్యమానికి అందిగా విద్యార్థులందరూ రేపు పాఠశాలలను కళాశాలలను బహిష్కరించాలని నిర్ణయించారు

అదెకు

లక్డీకాపూల్ వద్ద రవీంద్రభారతి వెనుక వెపున ఐజి పోలీసుఎదుట భారత్ డబ్ల్యు.సి. ఫజిటెక్ వర్కర్ తో గలకొత్తగా నిర్మించిన మల్లెలు.

సంప్రదించండి:
శుల్గిలవద్దవున్న చౌకిదార్ లేదా
ఫోన్: 5-1867
(అర్ -5882)



VOLTAS

తక్కువ ఖర్చుతో హెచ్చు ఆహారమును పండించుటకు



6 హెచ్.పి., 650 ఆర్.పి.ఎమ్., అండర్ ఇంజన్
8 హెచ్.పి., 850 ఆర్.పి.ఎమ్., మోటరుతూడ అభివృద్ధి.

Lister LAKSHMIRATAN
లిస్టర్-లక్ష్మీరతన్ ఆయిల్ ఇంజినును వాడండి
...దీనిని నడుపుటకు క్రూడ్ ఆయిల్ చాలును!

★ దిట్టమైన నిర్మాణము
★ నడుపుట సులభము
★ ఏకాకుఅలేని సర్వీసు
★ అమ్మకము తరువాత పాల్గొనాటి పరిపూర్ణమైన సర్వీసు

సంతృప్తిగల నడుపుటకు ఎంతో అనువైనది
తయారుచేయువారు: ఇండస్ట్రీస్ ఆర్. పి. లిమిటెడ్
& కంపెనీ లిమిటెడ్‌వారి అనుమతితో
లక్ష్మీరతన్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్,
ఫరీదాబాదు (హర్యానా)

ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ అప్పుకింద అప్పుకునుటకు
రిప్లిజ్ఞాలకు: వోల్టాస్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతపు డివిజన్

నేడే చూడండి! నేడే చూడండి!!

అరిశాలికి నాటుకున్న ముల్లు అవలీలగా తీయవచ్చు! కాని హృదయంలో నాటుకున్న ముల్లు ఎన్నటికీ తీసివేయలేవు

శ్రీధర్ ప్రొడక్షన్స్ సమర్పించు

పాలమనసులు

నిర్మాత: కె.హనుమంతరాయుడు. దర్శకత్వం: S.S.R. శర్మ

రాజశ్రీ విశేష

జమున, హరనాథ్, గుమ్మడి, చలం, పండరీబాయి రమాప్రభ, డా॥ రమేష్, రావికొండలరావు, ఛాయాదేవి, మిక్కిలినేని.

ప్రభాత్ హైద్రాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2.30, 6.00, 9.30

ఆటల వేళలలో మాత్రమే అడ్వాన్స్ బుకింగ్

రాజరాజేశ్వరి_వరంగల్

నేడే చూడండి నేడే చూడండి

అన్నపూర్ణా పూలరంగడు

బసంత్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

ప్రభాత్ టాకీస్ - ఖమ్మంమెట్

నేడే చూడండి నేడే చూడండి

జైగర్ ప్రొడక్షన్స్

అసాధ్యుడు

విజయలక్ష్మి అమీర్ పేట హైద్రాబాద్ — సెలెక్టు లోలారం — జగత్ సికింద్రాబాద్ హైద్రాబాద్

రోజూ 2 ఆటలు: 6.00, 9.30

తదుపరి మార్పు ప్రభాత్_నిజామాబాద్ పూరా రిలీజ్

త్వరలో విడుదల

కౌముది ఫిల్మ్స్:

ధైర్య

(తెలుగు)

కృష్ణకుమారి శోభన్ బాబు వాణిశ్రీ భానుభూషణ, విజయలలిత, జ్యోతిలక్ష్మి రాజబాబు శాంతకుమారి రమణారెడ్డి పద్మశ్రీ భాగయ్య

దర్శకత్వం: కె.ఎస్. ప్రకాశరావు — నిర్మాత: ఎమ్.ఎస్. రెడ్డి — సంగీతం: వేణు

తదుపరి మార్పు:

సాగర్ చిత్రాణి హైద్రాబాద్ — లక్ష్మి సికింద్రాబాద్ — శ్రీనివాసమహల్ వరంగల్ — ఖమ్మం

—వాణి రిలీజ్—

టి వోలి

నేడు 3.30కు మ్యాట్నీ

నేడే చూడండి

ఈ సంవత్సరపు అత్యుత్తమ సంగీతమయ చిత్రం

ప్రసాద్ ప్రొడక్షన్స్ (మద్రాసు)

"మిలన్"

(ఈస్ట్‌మన్ కలర్)

సునీల్ దత్, నూతన్, జమున

ప్రాణ్

దర్శకత్వం: ఎ సుబ్బారావు

సంగీత: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

కల్పన సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3.00, 6.00 & 9.30

రాజశ్రీ పిక్చర్స్ ప్రై. లిమిటెడ్ రిలీజ్

నేడే చూడండి

కమల్ హైద్రాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

రామా వరంగల్ — లక్ష్మి రామపురం

4 రోజులు మాత్రమే

జమరుద్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: అరగంట ఆట ప్రారంభించే వేళలు 2.30, 6.30, 10.00

—విజయ రిలీజ్

అంజలి

రోజూ ఉ 10.30 ఆట

"పరదేశి"

(కొత్త ప్రింటు)

వాగేశ్వరరావు అంజలి

రేట్లు: రు.0-60, 1-00, 1-40, 1-80

విజయవంతమైన 11 వ సంయుక్త వారం!

చక్కటి సస్పెన్సుతో కూడిన అత్యుత్తమ చిత్రం...

తారాగణం: సునీల్ దత్, రాజ్‌కుమార్, బాలరాజ్ సహాని, సుజాత, మరియు నూతన నటి "విమ్మి"

దిల్ షాద్ హైద్రాబాద్ — అజంతా సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.15, 6.00, 9.30

మూవీస్ రిలీజ్

ఫిబ్రవరి 19, 20, 21, 22 తేదీలలో రోజు ప్రత్యేక ఉదయం ఆట 11.00 గంటలకు

కత్తి పట్టిన రైతు

(తెలుగు)

ఎమ్. జి. రామచంద్రన్, నంబియార్, పద్మిని, రాజసులోచన తదితరులు

కల్పన

వచ్చేవారంలో 'విష్ణుమాయ'

నేడే చూడండి! నేడే చూడండి!

సుభాష్ ముషీరాబాద్, హైద్రాబాద్

రోజూ 2 ఆటలు: 6.15, 9.30

సత్యమేజయం

కాంతారావు, రాజశ్రీ, గుమ్మడి, శోభన్ బాబు, వాణిశ్రీ

అమెరికా అధ్యక్ష ఎన్నికలో మూడవ పార్టీ అభ్యర్థి

వాషింగ్టన్, ఫిబ్రవరి 18 (యు.ఎస్.ఐ.డి.పి.ఎ)

అమెరికాలో రాజకీయాధికారం కోసం పోటీ సాధారణంగా డెమొక్రాట్ రిపబ్లికన్ అనే రెండు పార్టీల మధ్యనే ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ఈ రెండు పార్టీలు కాక వేరైన మూడవ పార్టీ పలుకుబడి ఎన్నికల ఫలితాలలో చాలా దూరం పనిచేస్తుంది

ఈ సంవత్సరాంతంలో జరిగే ఎన్నికలలో అమెరికా అధ్యక్షపదవికి పోటీలో అట్టి మూడవ పార్టీ ఒకటి ఇప్పుడు రంగంలో ప్రవేశించింది.

అధ్యక్షపదవికి తాను పోటీ చేయదలచినట్టు అలబామా రాష్ట్రం మాజీ గవర్నరు జార్జి వాలెస్ వెల్లడించారు. ఆయన వయస్సు 47 సంవత్సరాలు. డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా గవర్నర్ పదవిని నిర్వహించిన వాలెస్ ఇప్పుడు అమెరికన్ ఇండిపెండెంట్ పార్టీ అనే పేరుతో కొత్త పార్టీ ఒకటి స్థాపించారు. ఆ పార్టీ తరపునుండగానే అధ్యక్షపదవికి పోటీ చేస్తారు.

దేశంలోని రెండు ప్రధాన పార్టీలు అమెరికన్ ప్రజల అభిమతాలను లెక్కచేయడంలేదనీ, అందువల్లనే అధ్యక్షపదవికి తాను పోటీ చేయదలచుకున్నానని వాలెస్ ప్రకటించారు. ఆ రెండు పార్టీలు ప్రధాన సమస్యలపై వోటర్లకు ప్రత్యామ్నాయ పద్ధతులను ప్రతిపాదించలేక పోయినవని. దేశ రాజకీయాలను ఒక పార్టీ విధానంగా తయారైనవని ఆయన చెప్పారు.

జార్జి వాలెస్ మితవాదవర్గానికి చెందిన వ్యక్తి జాతి విచక్షణా విధానాన్ని బలపరుస్తారు. అంతర్గత వ్యవహారాలలో రాష్ట్రాలకు ఇతోధిక స్వేచ్ఛ ఉండాలని ఫెడరల్ ప్రభుత్వం జోక్యం తగ్గించాలని వాదిస్తారు.

బాలుగేళ్ళ క్రితం జరిగిన ఎన్నికలలో అధ్యక్షపదవికి తన అభ్యర్థిత్వాన్ని మొదట ప్రతిపాదించి, ఆ తర్వాత ఉపసంహరించుకున్నారు.

అప్పుడు మూడు రాష్ట్రాలలో ప్రైమరీ పోలింగ్‌లో వాలెస్‌కు అనుకూలంగా 42 లక్షలకు పైగా వోట్లు పడ్డాయి.

ఆవాడు అధ్యక్షపదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయిన గోల్డ్‌వాటర్‌కు లభించే వోట్లు చీలిపోతాయన్న అభిప్రాయంతో అప్పుడు పోటీనుండి తాను విరమించుకున్నట్లు చెప్పారు.

వాలెస్ ఈ పర్యాయం అధ్యక్ష పదవికి తన అభ్యర్థిత్వాన్ని ప్రకటిస్తూ తన గెలుపు ఖాయమని దృఢవిశ్వాసం వెలిబుచ్చారు.

రాష్ట్రాల ఎలక్టరల్ వోట్లలో అధికభాగం రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులకు దక్కనీయకుండా చేయడమే వాలెస్ ఎత్తుగడగా వ్యక్తమౌతున్నది. ఈ పరిస్థితి నిజంగా ఏర్పడినట్లయితే, అమెరికా రాజ్యాంగ ప్రకారం ప్రతినిధుల సభ సభ్యులు అమెరికా అధ్యక్షుడిని ఎన్నుకోవలసి వస్తుంది. అప్పుడు జరిగే వోటింగ్‌లో ఒక్కొక్క రాష్ట్రం ప్రతినిధులందరికీ కలసి ఒక్క వోటు మాత్రమే ఉంటుంది.

అమెరికా చరిత్రలో పూర్వం రెండు పర్యాయాలు ఇట్టి పరిస్థితి ఏర్పడింది. 1800 సంవత్సరంలో అధ్యక్షపదవికి పోటీచేసిన ఇద్దరు అభ్యర్థులకు ఎలక్టరల్ వోట్లు సమానంగా లభించినందున, ఆ ఇద్దరిలో ఒకరిని ప్రతినిధులసభ ఎన్నుకోవలసి వచ్చినది. రెండవ పర్యాయం 1824లో రాష్ట్రాల ఎలక్టరల్ వోట్లను నలుగురు అభ్యర్థులు సమానంగా పంచుకున్నందున ప్రతినిధుల సభలో తిరిగి వోటింగ్ జరిపారు.

నగరంలో నేడు

సాయంత్రం 6-15 గంటలకు రవీంద్ర భారతిలోని నాట్య విద్యాలయంలో "ప్రణవరుద్రీయం" నాటకంపై శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు ప్రసంగిస్తారు.

ఇరాన్ ప్రధాన సేనాని 24న నగరానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 18

ఇరాన్ సైనిక దళాల ప్రధాన అధికారి జనరల్ బి.అర్యానా బెంగుళూరు నుంచి విమానంలో బయలుదేరి ఈ నెల 24వ తేదీ శనివారం ఉదయం 10 గం.లకు నగరానికి వస్తారు. 15 రోజుల పాటు పర్యటననిమిత్తం ఆయన భారత దేశం వచ్చారు. ఆయన కార్యక్రమాలలో నగరంలో సాలార్ జంగ్ మ్యూజియమ్ సందర్శన కూడా ఉంటుంది. ఆయన ఇరాన్, భారతదేశాల స్నేహ పాఠక సంఘ అధ్యక్షునితో కలిసి విందు అరగిస్తారు.

—:(*):—

అనంతపురంలోని పరిశోధనా సంస్థకు జాతీయ అవార్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 18

ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం నాడు, అనంతపురంలోని నూనె పరిశోధనా సంస్థకు ఢిల్లీలోని పరిశోధనల ప్రోత్సాహక మండలి రూ. 750 జాతీయ అవార్డు ఇచ్చింది. ప్రతి నూనె మడ్డినుంచి లెసిథిన్‌ను ఉత్పత్తి చేసే పద్ధతిని కనిపెట్టినందుకు యీ జాతీయ అవార్డు బహూకరణ జరిగింది.

లెసిథిన్‌ను, చాక్లెట్లు, బేకరీ, తీపి వస్తువులు, మందులలో నేగాక పరిశ్రమలు పెయింట్లు, గుగ్గిలం, ప్రింటింగ్ ఇంకులు మొదలైన వాటిలోకూడా వాటి నాణ్యతను పెంచడానికి ఉపయోగిస్తారు.

ఇందునిమిత్తం ఇప్పుడు అమెరికా, ఇంగ్లాండు మొదలైన దేశాల నుంచి సోయా చిక్కుడు లెసిథిన్‌ను అధిక మొత్తంలో దిగుమతి చేసుకోవడం జరుగుతున్నది. భారత దేశంలో లెసిథిన్ ఉత్పత్తి జరుగదు కాబట్టి లక్షల రూపాయల విదేశీ మారకాన్ని ఖర్చు చేసి దీనిని దిగుమతి చేసుకుంటున్నారు.

అనంతపురంలోని నూనె పరిశోధనా సంస్థలో కొత్త పద్ధతి కనిపెట్టినందువల్ల లెసిథిన్‌ను దేశంలోనే ఉత్పత్తి చేసి విదేశీ మారకాన్ని పొదుపు చేసుకోడానికి సాధ్యమవుతుంది. 7,6000టన్నుల పత్తిగింజల నూనె నుంచి రూ. 80 లక్షలు ఖరీదుచేసే లెసిథిన్‌ను మన దేశంలో ఉత్పత్తి చేసుకోవచ్చునని అంచనా. వేరుశనగ నూనె మడ్డినుంచి కూడా ఇటువంటి లెసిథిన్‌ను ఉత్పత్తి చేయడానికి పద్ధతి కనుగొన్నారు.

వ్యర్థపదార్థమైన మడ్డినుండి చాలా ప్రయోజనకరమైన పదార్థాన్ని ఉత్పత్తి చేయడానికి తోడ్పడం దృష్ట్యా యీ పరిశోధన విశిష్టమైనది.

ఆకాశవాణి

మంగళవారం 20-2-1968

హైదరాబాద్-ఎ

405.4 మి (740 కి.హెర్ట్జ్) 89.42 మి (3355 కి.హెర్ట్జ్)

ఉ: 6-30 నుండి 7-45 వరకు 42.02 మి (7140 కి.హెర్ట్జ్) ఉ: 8-00 నుండి 8-30 వరకు (30.86 మి 9720 కి.హెర్ట్జ్) మ: 11-45 నుండి 12-05 వరకు మ: 12-30 నుండి 2-30 వరకు 62.50 మి (4800 కి.హెర్ట్జ్) సా: 5-55 నుండి రా: 10-40 వరకు

ఉ: 6-30 వందేమాతరం మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వలె 7-45 మాతృముఖాలు 7-50 బజారు ధరలు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8.30 బాలావరణ మాచన, ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసారసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణ మాచన, 2-30 ప్రసార సమాప్తి.

సా: 5-55 సాయంకాల ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు 6-30 గ్రామసీమ రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 ప్రాచీన రాజనీతి విశారదులు: 7-40 విరామ సంగీతం 7-45 రేడియో వార్తావాహిని 8-00 మీరు కోరినపాటలు 8-30 స్వరవల్లరి 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 (విజయవాడవలె 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

333.3 మి (900 కి.హెర్ట్జ్)

సా: 5-55 నుండి రా: 10-40 వరకు

శనివారములు మాత్రము

సా: 5-55 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మి (930 కి.హెర్ట్జ్)

సా: 5-55 నుండి రా: 10-40 వరకు

హైదరాబాద్-బి

228 మి (1060 కి.హెర్ట్జ్)

మ: 2-00 శాస్త్రీయ సంగీత 2-10 ఉర్దూలో వార్తలు 2-20 శాస్త్రీయ సంగీత 2-30 స్త్రీల కార్యక్రమము (హిందీ) 3-00 ప్రసార సమాప్తి.

రా: 8-00 మరాటీ ప్రేక్షకులకు 8-30 వ్యవసాయ కె. అల్కా: ఖయాల్ 9-00 చిత్రపథ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మి (840 కి.హెర్ట్జ్)

ఉ: 6-00 వందేమాతరం సుప్రభాతం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 బజారు ధరలు 6-55 విరామసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 ఎస్.వి.వి. జగన్నాథాచార్యులు 7-45 సంగీత శిక్షణ (జానియ్ల కు) 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము హైదరాబాద్ నుండి రిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణ మాచన, 2-01 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం 2-30 ప్రసార సమాప్తి.

సా: 5-55 సాయంకాల ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 పురాణ కాలక్షేపం (భాగవతము నుండి) 6-30 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 8-00 లలితసంగీతం 8-25 విరామ సంగీతం 8-30 ఢిల్లీ నుండి రిలే 8-40 ప్రాదేశిక సుగం సంగీత్ 9-01 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 రామ నీ సమాన మెవరు? (కాగితాలతో కూర్చినరూపకం) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసార సమాప్తి.

నేడే చూడండి! నేడే చూడండి!!

రీగల్ ఖైరతాబాద్ — అప్సర లాల్ దర్వాజ

ప్యారడైజ్_సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

లక్ష్మి_వరంగల్ — భాస్కర్_నల్గొండ

నేడే చూడండి! నేడే చూడండి!!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

బ్రహ్మచారి

నిర్మాత ఎ.వి.సుబ్బారావు — దర్శకుడు తాతినేని రామారావు

ఆశోక్ హైద్రాబాద్ — అంజలి సికింద్రాబాద్ — శ్రీనివాస్ వరంగల్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30 — 2.15, 6.00, 9.30

కాంపిమెంటరీలు పూర్తిగా చెలవు

జనరంజకమైన 8వ సంయుక్త వారం

పద్మశ్రీ యస్. టి. రామారావు నటించిన

"వినోదమే ప్రధానమైన అపూర్వ హాస్యమయ చిత్రం"



రోజూ 5 ఆటలు: 2.30, 6.00, 9.30

RAHAR, ఫోన్: 32647

నేడే చూడండి



వయోజనులకు మాత్రమే

రోజూ 3 ఆటలు: 3.30, 6.30, 9.30.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 56, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.